RNI NO. TELTEL/2022/83470

manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

**2025: ప్రారంభమైన కొత్త సంవత్సరం.. దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు**



2లో

**సంక్రాంతికి ప్రత్యేక బస్సులు**

అప్పడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :106 | జనవరి 01 బుధవారం 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



"ఫార్ములా ఈ రేస్ నిర్వహణ ఎవరి ప్రయోజనాల కోసం చేపట్టారు.. హైదరాబాద్ కోసమా, మరొకరి కోసమా.. తరలించిన ప్రభుత్వ సొమ్ము ఎక్కడికి వెళ్లింది.

- ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ
- తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

# కేటీఆర్‌ను తుది తీర్పు వచ్చేవరకు.. అరెస్టు చేయొద్దు

**హైదరాబాద్,,మనసాక్షి:**: ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి మిగతా 2లో

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ



**రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ**

**యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం**

**సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ**

**హైదరాబాద్:,మనసాక్షి:** తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్య క్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి మిగతా 2లో

# చిత్తూరు జడ్పీ సమావేశంలో ఉద్రిక్తత



**కూటమి, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం**

**చిత్తూరు,మనసాక్షి:** చిత్తూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రసాభాసగా మారింది. కూటమి సభ్యులు, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. టీడీపీ సభ్యులపై పరుష పదజాలం తో వైసీపీ సభ్యులు దూసుకెళ్లారు. నిధుల పంపిణీ పనుల కేటాయింపులు వైసీపీ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ సమావేశంలో ఆ పార్టీ సభ్యులు వాదనకు దిగారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో మండల సర్వసభ్య సమావేశాలను జరగనీయకుండా కూటమి శ్రేణులు అడ్డుకుంటున్నాయంటూ వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు కోర్టు కు వెళ్లి అనుమతులు తెచ్చుకుని సమావేశాలు నిర్వహించాలనుకున్న కత్తులు, కర్రలతో సమావేశంలో జరగనీకుండా కూటమి శ్రేణులు అడ్డుకుంటున్నారన్న వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం తరహాలో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగించడం లేదని టీడీపీ ఎమ్మెల్యేలు ఎదురుదాడికి దిగారు. పుంగనూరుకు చంద్రబాబును రానీయకుండా అడ్డుకున్న సంస్కృతి వైసీపీది కాదా అంటూ టీడీపీ సభ్యుల ఎదురుదాడితో వైసీపీ శ్రేణులు వెనక్కి తగ్గారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నిబంధనల ప్రకారమే అభివృద్ధి జరిగిందా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమేనా అంటూ టీడీపీ సభ్యులు సవాల్ విసిరారు.

# సమిష్టి కృషితో వికసిత భారత్

కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ

**న్యూఢిల్లీ:** నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.





**భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు**

2లో..

**పులుల సంచారంతో గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు**

2లో..



# కెసిఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి కాలే

**మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్:,మనసాక్షి:**కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి... నామమాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. ప్రాజెక్టులపై ఆయన జలసౌధలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వలేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్ ÷ట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు.. రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 18వందల లష్కర్‌లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబోతున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏఈనీ సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



# ముంబై-నాగ్‌పూర్ మహామార్గ్‌లో భారీగా ట్రాఫిక్ జామ్

**పంచర్ కావడంతో నిలిచిపోయిన 50 ట్రక్కులు, కార్లు**

**ముంబై: ,మనసాక్షి:**మహారాష్ట్రలోని ముంబై-నాగ్‌పూర్ సమృద్ధి మహామార్గ్‌లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మాలేగావ్, వనోజా టోల్ ఎ÷-లాజా మధ్య హైవేపై ఓ ఐరన్ బోర్డు ఒక్కసారిగా విరిగి కింద పడింది. దీంతో సుమారు 50కి పైగా ట్రక్కులు, కార్లు పంచర్ కావడంతో ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొనింది. ఇక, వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించకపోవడంతో అర్ధరాత్రి వరకు

ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, నాగ్‌పూర్-ముంబై మధ్య సమృద్ధి మహా మార్గ్‌ను నిర్మిస్తున్నారు. మొత్తం 701 కిలో మీటర్ల పొడవైన ఈ రహదారిని ప్రస్తుత ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కళల ప్రాజెక్టుగా చెబుతున్నారు.

ఇప్పటికే,

ఈ ఎక్స్‌ప్రెస్ వేలో రెండు దశల పనులు వేగంగా పూర్తయ్యాయి. దీంతో 600 కిలో మీటర్లు అందుబాటులోకి రాగా, డిజైన్ లోపాలతో హైవేపై తరచూ ప్రమాదాలు కొనసాగుతున్నాయి.

## 2025: ప్రారంభమైన కొత్త సంవత్సరం.. దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు


దేశవ్యాప్తంగా 2025కి ప్రజలు స్వాగతం పలికారు. ప్రధాన నగరాల నుంచి మొదలుకొని గ్రామాల వరకు కొత్త సంవత్సర వేడుకల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్, దేశవ్యాప్తంగా కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. టపాసుల మోతలు, కేక్ కటింగ్‌లు, డీజే శబ్దాల మధ్య 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ ప్రజలు 2025కి ఘన స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన వేళ ప్రజలు కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో కొత్త సంవత్సర వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. నగరాల నుంచి మొదలుకొని పట్టణాలు, గ్రామాల వరకు ప్రజలు వీధుల్లోకి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. కొత్త ఏడాదికి స్వాగతమంటూ సంబరాలు చేసుకున్నారు. హైదరాబాద్, విశాఖ, విజయవాడ, తిరుపతి, వరంగల్, గుంటూరు, నిజామాబాద్, ఖమ్మం,

రాజమహేంద్రవరం తదితర నగరాలు, పట్టణాల్లో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాట్లు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యువత నృత్యాలతో హోరెత్తించారు. మిరుమిట్లు గొలిపే బాణసంచా వెలుగుల మధ్య ఆటపాటలతో సందడి చేశారు. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, పుణె వంటి నగరాల్లో కొత్త ఏడాది సంబరాలు ఆకాశాన్నంటాయి.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్‌బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ఎ÷-లాన్ చేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 040-69440000, 040-23450033 నంబర్లకు సంప్రదించాలని సూచించింది.

## 4న తెలంగాణ కేబినేట్ భేటీ



నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు.

కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది.

ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శు భవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం

కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

## కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దు

పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరపున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

## పులుల సంచారంతో గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు



నిర్మల్:నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్‌ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.
ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్-మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్లబీట్ పరిధిలోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు

పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాండూరు మండలం నీలాయిపల్లి సమీపంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయి గూడ గ్రామ శివారులోని ఉచ్చమల్లవాగు తోపాటు సమీప పంటచేలల్లో మేకలకాప రులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు



**హైదరాబాద్:** న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.
అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్
డిసేంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రజలే నాకు హైకమాండ్




పల్నాడు జిల్లా, నర్సరావుపేట మండలం యలమందల గ్రామంలో సీఎం చంద్రబాబు ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్దిదారులకు ఫెన్షన్ పంపిణీ చేసారు. అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.కాగా రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి ముమ్మరంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కొత్త సంవత్సరం నేపథ్యంలో 31వ తేదీనే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పింఛను డబ్బు ఉండాలని ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టింది. మంగళవారం ఉదయం నుంచి ఇప్పటి వరకు 85.45 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు. ఉదయం 10 గంటలకు సమయానికే 53,22,406 మందికి రూ.2256 కోట్లు పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లను జీయో ట్యాగింగ్ చేసి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు పరిశీస్తున్నారు. ఇళ్ల వద్దే పింఛన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జీయో ట్యాగింగ్ ద్వారా గమనిస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో జీయో ట్యాగింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. కృష్ణా జిల్లా, గుడివాడ 11వ వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. పలువురు లబ్దిదారులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫౌజ్ పింఛన్ల నగదు కూడా ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 'మీ కోసం మీ వెనిగండ్ల' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. మంగళవారం తెల్లవారుజామున ఆరు గంటలకే పెన్షన్ లబ్దిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు ఆయన అందజేశారు. న్యూ ఇయర్‌కు ఒకరోజు ముందుగానే ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేయడంతో పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## దల్లేవాల్‌కు వైద్య సాయం

న్యూఢిల్లీ: రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటంతో తగిన వైద్య సహాయం అందించాలని డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది.
అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు.

## ఇక చరిత్రలోకి జారుకున్న 2024

న్యూఢిల్లీ: ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు.
ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు
అట్టహాసంగా మొదలు అయ్యాయి.

## రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం



మచిలీపట్నం: రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది. ఆయన్ను ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు.
పేర్ని నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు. త్వరలోనే పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది. రేషన్ బియ్యం కుంభకోణంలో పేర్నినాని చుట్టు ఉచ్చు బిగిస్తోంది. బియ్యం మాయం కేసులో ప్రధాన సూత్రధారిగా నాని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఏపీ హైకోర్టులో పేర్ని నాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ వేశారు. మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులు పేర్నినానిని ఏ6 గా కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారికి మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల రిమాండ్ విధించారు. దీంతో నిందితులను మచిలీపట్నం సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధను ఏ1గా పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగరాజు ఉన్నారు. వైకాపా హయాంలో జయసుధ పేరిట గోదామును పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అ÷-దదెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. గోదాము మేనేజర్ మానస్‌తేజ, పౌరసరఫరాల అధికారి కోటిరెడ్డి మిగిలిన ఇద్దరి బ్యాంకు ఖాతాల లావాదేవీల్లో సుమారు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల మేర లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటి ఆధారంగానే మిగిలిన నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది. మరోవైపు పేర్ని నాని కుటుంబంలోని పలువురి ఖాతాలకు కూడా మానస్‌తేజ ఖాతా నుంచి డబ్బు లావాదేవీలు జరిగాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

# ఒక పండుగలా అవ్వాతాతలు వికలాంగులకు ఫించన్ పంపిణీ



**రామసముద్రం,డిసెంబర్ 31,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ లో ఎమ్మెల్యే షాజాహాన్ బాషాకు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ మాజీ అధ్యక్షులు టిడిపి కృష్ణం రాజు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మహిళ లు మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. మండలంలో అవ్వా తాత లకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను మంగళవారం ఎమ్మెల్యే షాజాహాన్ బాషా పంపిణీచేశారు. ఊలపాడు గ్రామం లో సి ఎం రిలీఫ్ పండ్ వి. ఆంజమ్మ, నడింపల్లె గ్రామానికి చెందిన వారికి ఒక లక్షల నాలుగు వేలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక రోజు ముందుగానే అవ్వ తాతలకు నాలుగు వేల ఫించన్ పంపిణీ చేయడం హర్షనీయమన్నారు . అలాగే అర్హత ఉన్న కొత్త వారికి కూడా వెంటనే పింఛన్ల మంజూరు చేస్తామన్నారు. ఈసంవత్సరం మండలంలో ని రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండి బాగుండాలని దేవుడుని కోరుకుంటున్నా అని అన్నారు. మండల టిడిపి నాయకులకు ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నా నాయకులు విజయ్ కుమార్ గౌడ్, కృష్ణం రాజు,శివారెడ్డి, పెద్దిరెడ్డి, సీతారామస్వామీ, చిన్ను స్వామి, రాజేష్,రామిరెడ్డి చెంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ శివశంకర, సుధాకర్ రెడ్డి రూపేష్ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, బందెల శివ,పతి, రెడ్డెప్ప, వాలేప్ప, జావేద్, రమేష్, ఎల్,శివ,మాలమహానాడు అధ్యక్షులు టి. కృష్ణప్ప, స్కూల్ చైర్మన్ బాలాజీ,మహ్మద్,చాంద్ బాషా,రఘుపతి రెడ్డి శ్రీనివాసులు, అమరప్ప, వెంకటా చలపతి,ఫిల్మ్ డైరెక్టర్ శ్రీనివాస్,గంగప్ప నాగరాజ, అధికారులు ఎంపిడిఓ భానుప్రసాద్, సాంబశివ, ఈవో ఆర్ డి సుధాకర్ రెడ్డి, గౌస్ బాషా,గౌరీశంకర్ గంగాధర్ పోలీస్ సిబ్బంది కిరణ్, కిరణ్ యాదవ్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగాన్ని కాపాడుకుందాం.. ప్రయివేట్ కరణను అడ్డుకుందాం



**సూర్యాపేట,డిసెంబర్ 31,మన సాక్షి:**

కేంద్రంలో మూడవ సారి అధికారం లోకి వచ్చిన మోది ప్రభుత్వం మరింత దూకుడుగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ కరణ చేసేందుకు ఆసక్తి చూపుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం విద్యుత్ ఈ ఈ కార్యాలయంలో ఆర్టిజన్ కార్మికులతో కరపత్ర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఇప్పటికే చండీగఢ్, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో డిస్కం లను ప్రయివేట్ పరం చేసే ప్రయత్నము మొదలు పెట్టారని దొడ్డి దారిన స్మార్ట్ మీటర్లు తెచ్చి పవర్ గ్రిడ్ సబ్ స్టేషన్లు గంప గుత్తగాఔట్ సోర్సింగ్ చెయ్యాలని అదేశించి దేశానికి వెలుగును నింపే విద్యుత్ రంగాన్ని ప్రయివేట్ పరం చేసి విద్యుత్ కార్మికులను ,ప్రభుత్వ, ఉద్యోగు లను బజార్ పాలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ విద్యుత్ సంస్థలతో ఒప్పందాన్ని కుదుర్చుకుందనీ నెమ్మాది తెలిపారు.. మోది గుజరాత్ మిత్రుడు ఆధానికి అప్పజెప్పి లాభాలతో నడుస్తున్న సంస్థను ప్రజలకు భారంగా మారుస్తున్నారని నెమ్మాది విమర్శిం చారు... అలాగే తెలంగాణ ప్రభుత్వము దక్షిణా హైద్రాబాద్ సర్కిల్ విద్యుత్ పంపిణీ సేవలను అధాని గ్రూపు కు కట్ట పెట్టడానికి ప్రయత్నాలను పవర్ గ్రిడ్ ఉద్యోగులు అడ్డుకున్నా కాని ఉత్తర ప్రదేశ్, చండీగఢ్ విద్యుత్ ఉద్యోగ కార్మికులు మాదిరిగానే తెలంగాణ విద్యుత్ ఉద్యోగ కార్మికులు 2000 సవంత్సరములో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన ప్రతిఘటన పోరాట స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలనీ , లాభాల్లో నడిసే విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్మజూపడం మోది ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని నెమ్మాది డిమాండు చేశారు.. ఈ కార్యక్రమం పివెన్ ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, నరేష్, ఉపేందర్, పాల్గొన్నారు.

# లిఫ్ట్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి





**ఎమ్మెల్యే బాలు నాయక్**

**ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతి పై సమీక్ష**

**దేవరకొండ,డిసెంబర్ 31,మన సాక్షి :**

నల్లగొండ జిల్లాలో వివిధ దశల్లో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఇరిగేషన్ శాఖా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి సమీక్ష నిర్వహిం చిన ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.... దేవరకొండ నియోజ కవర్గంలో పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బి సి , డిండి లిఫ్ట్ ఇరిగేషన్, పెండ్లిపాకల ప్రాజెక్టు మరియు కొత్తగా ప్రతిపాదించిన గాజుబేడం- చిత్రియాల లిఫ్ట్ , నేరేడు గొమ్ము రామనోనిబండ లిఫ్ట్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి అధికా రులు కృషి చేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ తమ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నదని, పనులలో అలసత్వాన్ని సహించబోమని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు బిఎల్ఆర్, మందుల సామెల్, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అనిల్, సీఈ అజయ్ కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో ఆపరేషన్ చెబుత్ర

**మిర్యాలగూడ, డిసెంబర్ 31, మన సాక్షి :**

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ చెబుత్ర నిర్వహించారు. అందులో భాగంగా అర్ధరాత్రి మిర్యాలగూడ పట్టణంలో నాలుగు ప్రదేశాలలో అకస్మిక తనిఖీలు చేశారు. కారణం లేకుండా అకారణంగా రోడ్ పై తిరుగుతున్న (25) వాహనాలను, 30 మంది వ్యక్తులను పట్టుబడి చేసి (16) డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అట్టి వాహనాల యొక్క డాక్యుమెంట్స్ పరిశీలించి సరేనా పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్య తీసుకోవడమైనది. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మరొకసారి అర్ధరాత్రిలు రోడ్డుపై కనిపిస్తే కేసులు తప్పవని బైండోవర్లు కూడా చేస్తామని హెచ్చరించి పంపించడం అయినది. ఈ ఆపరేషన్ లో మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ బి. రాంబాబు, మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ ఏ. సైది రెడ్డి, అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్, మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆందోళనకరంగా ఆహార ద్రవ్యోల్బణం

**పెరుగుతున్న ధరలతో సామాన్యలకు కష్టం**

**దిగజారుతున్న జీవన ప్రమాణాలపై నిర్లక్ష్యం**



**న్యూఢిల్లీ:** ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై మాత్రం అబద్ధాలు చెబుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేక పోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. దేశంలో ఆహార పదార్థాల ధరలు తారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం-2023-24' నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్థాలపై వ్యయం పెరిగిందని వెల్లడించింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా కనుక వస్తే ధరల వికటాట్టహాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023-24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం. పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే. ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు.

# ఘనంగా వరప్రసాద్ పుట్టినరోజు వేడుకలు..!





**మిర్యాలగూడ, మన సాక్షి :**

ట్రస్మా (ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్) మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు, లోటస్ స్కూల్ చైర్మన్ బొడ్డుపల్లి వరప్రసాద్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక అశోక్ నగర్ లోని లోటస్ పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ నాయకులు వరప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలోఈ కార్యక్రమంలో అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా స్టేట్ కోఆర్డినేటర్ వంగాల నిరంజన్ రెడ్డి, ట్రస్మా జిల్లా నాయకులు కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కందాల శ్రీనివాస్ చారి, ట్రస్మా టౌన్ సెక్రటరీ ఓరుగంటి శ్యాంసుందర్, ట్రస్మా ట్రెజరర్ శ్రీధర్ రెడ్డి, డౌహిల్ హైస్కూల్ కరస్పాండెంట్ సాయి శ్రీనివాస్, కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ చీదళ్ళ వెంకట్, భారత్ హై స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ ఖాన్, ఆర్ఎస్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి, కృష్ణవేణి హై స్కూల్ కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి, ఐ ఎం ఎస్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీ విద్యోదయ స్కూల్ కరస్పాండెంట్ నరసింహారెడ్డి, చార్లీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని ప్రైవేటు కళాశాల పై చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళి కృష్ణ**



**నల్లగొండ,డిసెంబర్ 31,మన సాక్షి:**

జిల్లాలో గుర్తింపు లేకుండా, రెన్యువల్ చేయకుండా నడిపిస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ఆఫీసర్ దస్రు నాయక్ వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో చాలా కళాశాలలు రెన్యువల్ చేయకుండా, గుర్తింపు లేకుండా అక్రమంగా నడిపిస్తున్నారని, కొన్ని ప్రైవేటు కళాశాలలో కమర్షియల్ భవనాలలో నడిపిస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వివరించడం సరైనది కాదని, విద్యార్థులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. వెంటనే అటువంటి కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కోశాధికారి గాదెపాక సూర్య తేజ,సిలువేరు రాము, సతీష్ మహేష్ తదితరులు ఉన్నారు.

# కనగానిపల్లి మండల యువకులకు సందేశం పంపిన సీఐ



**రామసముద్రం,డిసెంబర్ 31,మన సాక్షి:**

రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సీఐ వల్లాల శ్రీధర్ సత్యసాయి జిల్లా రామగిరి సర్కిల్ సీఐ గా విధులు నిర్వహిస్తున్నారు డిసెంబర్ 31, జనవరి 1వ రోజు జరిగే వేడుకలు గురించి యువత కు ఒక సందేశం పంపారు. మైసూరు బజ్జీలో మైసూరు వుండదు. హైదరాబాద్ బిర్యానీలో హైదరాబాద్ వుండదు అనుష్క బార్ లో అనుష్క వుండదు అలాగే కొత్త సంవత్సరంలో కొత్త గా ఏమీ వుండదు అంతాపాత ప్రపంచమే పాత మనుషులే పాత విషయాలే కొత్తగా ఒరిగేదేమీ లేదు. కాబట్టి ఎక్కువ ఖర్చు చేసి. నిద్ర పోగొట్టుకొని. ఎక్కువ గా తాగిఒంటి పైన బట్టలు వున్నాయో లేదో అని తెలియంత గా తాగి తూలకండి పూనకం వచ్చినట్టు వూగకండి మితి మీరిన వేగం తో డ్రైవ్ చేయకండి ప్రాణాల మీదకు కొని తెచ్చుకోకండి. మీ తల్లితండ్రుల కు ఆత్మక్షోభ మిగల్చకండి. ఈ న్యూ ఇయర్ పోతే మళ్ళీ కొత్త న్యూ ఇయర్ వస్తుందికానీప్రాణం పోతే మళ్ళీ రాదు నీ పైన ఆధార పడిన వాళ్ళు. నిన్ను ప్రేమించే వాళ్ళు. నిన్ను ఆరాధించే వాళ్ళు. నీ పైన నమ్మకమున్నవాళ్ళు. నీ పైన ఎన్నో కలతో వున్న వాళ్ళువున్నారు జాగ్రత్త. మనం అనుకుంటే ప్రతిరోజూ కొత్త రోజేప్రతి దినమూ కొత్త దినమేనువ్వుఅనుకుంటే. ప్రతి క్షణమూ సంతోషమే ఇంకా ఇలాంటి వంద కొత్త సంవత్సరాలకు మీరు స్వాగత%శీ% పలకాలని కోరుకుంటూ మీకు, మీ కుటుంబానికి, మీ శ్రేయోభిలాషులకు రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయుడు ప్రభాకర్ రావుకు పదవీ విరమణ సన్మానం

**రామసముద్రం డిసెంబర్ 31మనసాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని చౌక్కాండ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ప్రభాకర్ రావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఎంఇఓ హేమలత ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రభాకర్ రావు సేవలను కొనియాడుతూ పిల్లల విద్యాభివృద్ధికి ఆయన ఎంత గానో కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ 35 ఏళ్ల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎందరో విద్యార్థుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ప్రభాకర్ రావు సేవలు ప్రశంసనీయమని చెప్పారు. పాఠశాల అభివృద్ధికే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా ప్రభాకర్ రావు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావుకు మండల ఎస్టియు సభ్యులు, ఉపాధ్యాయులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం, కేసిపల్లి, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ, చౌకాండ్లపల్లి ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు , జనార్దన్ రెడ్డి, మునుస్వామి నాయక్, మస్తాన్ బి, సందీప్ , వేదవతి ఎస్టియు నాయకులు శ్రీధర్, శ్రీరాములు రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, మహీధర్ రావు , మధుసూదన్ ,మనోహర ,శంకర, జగన్నాథ్ రెడ్డి, కేశవ్ కుమార్, నరసింహులు ,ప్రకాష్ రెడ్డి, చంగల్రాయ చారి, అనిల్ కుమార్, దామోదరం, పెంచలయ్య, చలపతి ,వెంకట్ రెడ్డి, చిన్న రెడ్డప్ప, నాగరాజా,శేఖర్, ఏసి నారాయణ రెడ్డి, రజిని ,సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపు కోవాలి.

నిబంధనలు పాటించుకుంటే చర్యలు తప్పవు.

**నేలకొండపల్లి, డిసెంబర్ 31 మన సాక్షి:**



పోలీసు శాఖ తరుపున ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర హార్ధిక శుభాకాంక్షలు.

నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరుచు న్నాము. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలి. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అన్ని కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోబడును. 31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.

ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరుచున్నాము. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారి ని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగు తుంది. నూతన సంవత్సర వేడుకలను శాంతి యుతం గా ఆనందంగా జరుపుకోవాలని అని అన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సాయి

**నేలకొండపల్లి, డిసెంబర్ 31 మన సాక్షి:**



ఈ నెల 4 నుంచి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బోదులబండ కు చెందిన గండారపు వెంకటసాయి ఎంపికైయ్యారు. ఇటీవల హైద్రాబాద్ లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ 5 కేయం. క్రాస్ కంట్రీలో మూడో స్థానం సాధించి ప్రతిభ చూపారు. ఈ నెల 4 నుంచి జార?ండ్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు నిర్వహకులు ఎంపిక చేశారు. గ్రామానికి చెందిన వెంకటసాయి ఖమ్మం లోని నయాబజార్ కాలేజీలో ఇంటర్ ప్రధమ సంవత్సరం చదువుతున్నాడు. జాతీయ స్థాయి కి ఎంపికైన సాయి ను పలువురు అభినందించారు. జాతీయ స్థాయిలో బోదులబండ సత్తా చాటాలని పలువురు పేర్కొన్నారు. కాంగ్రెస్ బీసీ సెల్ -విభాగం పాలేరు డివిజన్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి




**నాచారం,డిసెంబర్31,మన సాక్షి:**

నాచారంలోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ పాఠశాలలో మంగళవారం 'రంగ్మంచ్' వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ కె. నవనీతరావు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుమార్, అనూష హాజరైనారు. రంగ్ మంచ్ లో భాగంగా విద్యార్థుల ఆటపాటలను స్వయంగా తిలకించిన వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలురకాల నృత్యాలను, నాటకాలను ప్రదర్శించి వారి ప్రతిభను చూపారు. విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్నందకు పాఠశాల యాజమాన్యంను తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ సందర్భంగా చైర్మెన్ నవనీత రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో సాంస్కృతిక, వివిధ పోటీలలో పాటు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ప్రిన్సిపాల్ సుమ మీనన్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు తమ తమ లక్ష్యాలను చేరుకోవాలని, కొత్త ఆలోచనలత, మంచి ధ్యేయాలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రధాన

బృందం, ఉపాధ్యాయ సంఘం సభ్యులు కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో కోర్ హెడ్ ఆపరేషన్స్ కిషోర్‌కుమార్ రెడ్డి,

వైస్ ప్రిన్సి పాల్స్ మరియు కో-ఆర్డినేటర్ లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సర్వీస్ సోసైటీ మాజీ అధ్యక్షుడు వీరబాబు గుండెపోటుతో మృతి

**నేలకొండపల్లి, డిసెంబర్ 31 మన సాక్షి :**



భక్తరామదాసు సర్వీస్ సోసైటీ మాజీ అధ్యక్షుడు నెల్లూరి వీరబాబు (65) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. వీరబాబు తన సొంత గ్రామం ముజ్జుగూడెం లో వ్యవసాయ క్షేత్రంకు వెళ్లిన సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. స్థానికులు గమనిం చి ఖమ్మం తరలించారు. హస్పిటల్ లో వైద్య పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వీరబాబు సొసైటీలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అరవిందా పాఠశాల ను స్థాపించి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలిచారు. ఆయన మృతదేహం ను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, సొసైటీ ప్రతినిధులు పొన్నగాని శ్రీనివాసరావు, తెల్లగొర్ల లింగస్వామి, భాసింసాహెబ్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు -ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆహ్లాదానికి నెలవుగా పార్కుల సుందరీకరణలు

**జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి**

**శేరిలింగంపల్లి (డిసెంబర్ 31)మన సాక్షి**



ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో మాల్స్? హాల్స్?కు ప్రత్యామ్నాయంగా ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే థీమ్ పార్కులను అధ్భుతంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేసారు. జోన్ పరిధిలో జడ్‌సీ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని కావూరి హిల్స్? పార్కును అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అధ్భుతమైన థీమ్‌లతో రూపొందించిన పార్కులు జోన్‌కే ప్రత్యేకంగా నిలుస్తున్నాయని, వాటి స్ఫూర్తితోనే కాలనీలలోని పార్కులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్, చిన్నారులకు ఆట పరికరాలు, పచ్చదనం, ప్రహరీ గోడలపై అందమైన , వ్యాయామానికి స్ఫూర్తినిచ్చే చిత్రాల పేయింటింగ్ చేపడుతున్నామన్నారు. కాలనీలలోని ప్రతి పార్కును సుందరంగా తీర్చిదిద్దటం ద్వారా ఉదయం సాయంత్రం వేళలో కాలనీ వాసులు ఆహ్లాదం కోసం సేద దీరేలా అందుబాటులోకి తీసుకువస్తామని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కావూరి హిల్స్? పార్కులో మరమ్మతు పనులను వేగం పెంచాలని, కాలనీలో ఎస్బీఐ బ్యాంకు సమీపంలో అదనంగా పార్కు అభివృద్ధి కోసం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న వాటికి తోడు అదనంగా ఏర్పాటుకు అవకాశం ఉన్న చోట తప్పకుండా వాటిని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కాలనీ సంఘాలు సైతం పార్కుల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని, పరిసరాలు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ మోహన్‌రెడ్డి, ఈఈ కేవీఎస్ఎన్ రాజు , నాగిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్టేడియంలో సీఎం కప్ స్విమ్మింగ్ పోటీలు

**శేరిలింగంపల్లి (డిసెంబర్ )మన సాక్షి**



గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సీఎం కప్ 2024లో భాగంగా నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ,తెలంగాణ అసోసియేషన్ స్విమింగ్ సెక్రెటరీ ఉమేష్ లు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో పాటు పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ 2024 క్రీడా పోటీలను నిర్వహిస్తుంది. గ్రామస్థాయి, మండల, జిల్లా స్థాయి పోటీలు పూర్తి కాగా.. డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు జరుగనున్నాయి. పండుగ వాతావరణంలో జరుగనున్నాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఈ పోటీల్లో భాగంగా దాదాపు రెండు లక్షల మందికి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేశారని, క్రీడాకా రులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం, క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూ ర్చడం, రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోందని, ఈ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నాయకులు ప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అవతరణ

## మేనేజర్ కే మహేందర్,

**కంగ్టి, డిసెంబర్ 31, మన సాక్షి :-**

దేశంలోని అతిపెద్ద గ్రామీణ బ్యాంకుల్లో ఒకటిగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టిజీబీ) అవతరించనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని మేనేజర్ కే మహేందర్ అన్నారు.

మంగళవారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ.. గ్రామీణ బ్యాంకులను ప్రతిష్టిపరిచేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఒక రాష్ట్రం ఒక గ్రామీణ బ్యాంక్ అని నినాదం వల్లే సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ( టిజీబీ )కు చెందిన మండలంలో రెండు శాఖలను జనవరి 1 నుంచి టీజీబీ లో విలీనం కానున్నాయి అని అన్నారు.



**" నేటి నుంచి టిజీబీ ఆవిర్భావించనుంది "**

ఈ మార్పు వల్ల ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం " ఖాతా నెంబర్ మారదు " ఆధార్ నెంబర్ తో లేదా తెలంగాణ గ్రామీణ బ్యాంకు జారీచేసిన డెబిట్ కార్డ్ ఉపయోగించి యూపీఐ నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలి. ఇంటర్నెట్ వాట్సప్ సేవలకు వినియోగదారులు టీజీబీ సేవలకు రావాల్సి ఉంటుంది.

బ్యాంకు మేనేజర్ కే మహేందర్

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి జాయింట్ ఫ్యామిలీ నమోదు చేయాలి.



## సర్వే ను పరిశీలించిన జిల్లా హౌసింగ్ ఈఈ బీ. శ్రీనివాస్

**నేలకొండపల్లి, డిసెంబర్ 31 మన సాక్షి:**

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే 85 శాతం వరకు పూర్తైయిందని జిల్లా గృహ నిర్మాణ శాఖ ఈఈ బీ.శ్రీనివాస్ తెలిపారు. మండలం లోని కొత్తకొత్తూరు, తిరుమలాపురం లో సర్వే ను మంగళవారం రాత్రి పరిశీలించారు. లబ్ధిదారులను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే బృందం కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను జిల్లాలో శర వేగంగా చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3.57 లక్షల ఇళ్ల ను సర్వే చేయాల్సి ఉండగా...వాటిలో ఇప్పటి వరకు 85 శాతం పూర్తి చేశారని అన్నారు. మిగిలిన 15 -వివిధ కారణాల వలన జాప్యం జరుగుతుందని అన్నారు. నాట్ ఇంట్రస్టడ్ తో పాటు ఇతర కారణాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పలు చోట్ల సర్వే నమోదు లో ఒకే ఇంట్లో మూడు కుటుంబాలు ఉంటే..కొంత మంది

సర్వే బృందం అద్దె నివాసంలో ఉంటున్నారని నమోదు చేసినట్లు తెలిపారు. కానీ అలా చేయవద్దని సూచించారు. జాయింట్ ప్యామిలీ అని మాత్రమే నమోదు చేయాలని అన్నారు. ఇప్పటి వరకు నమోదు చేసిన వాటి గురించి వివరాలు జిల్లా మొత్తం నుంచి సేకరించి నివేదిక ను అందించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల మేరకు నడుచుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజెపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఈఈ ని కలిసి దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి ఇంటిని ఎలాంటి నిబంధనలు లేకుండా మంజూరు చేయాలని కోరారు. అనివార్య కారణాల వలన సర్వే సమయంలో లేని వారి కోసం ప్రత్యేకంగా మరో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ వెంకటరెడ్డి, నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహనా ఉండాలి .



**కామారెడ్డి జిల్లా దోమకొండ, డిసెంబరు 31, మన సాక్షి:**

సమాజంలో కుల మతం బేధం లేకుండా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. దోమకొండ మండలం లోని సీతారాంపుర్ గ్రామం లో పౌరహక్కుల దినోత్సవం పై గ్రామస్థులకు అవగాహనా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పౌర హక్కుల చట్టం పై ప్రతి ఒక్కరు అవగాహనా ఉండాలని, ఎస్సి, ఎస్టీ లను కులం పేరు ఎవరైనా దుషించితే సంబంధిత అధికారులకు పిర్యాదు చేయాలనీ గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ రేఖ, వార్డెన్ సరితా, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే సరళిని పరిశీలించిన



జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్

**మల్లాపూర్ డిసెంబర్ 31 మన సాక్షి**

జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం రేగుంట గ్రామం లో పలు వార్డు లోని ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు.ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబం లకు గుర్తించి మంజూరు చేస్తాను అన్నరు.రెగుంట గ్రామాలు సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి.కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు చేపించి తగినంత తొందరలో సర్వేని పూర్తి చేయాలని తెలిపారు . కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్,తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రిచ్ వాగులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్



**మల్లాపూర్ డిసెంబర్ 31 మన సాక్షి**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సాతారం గ్రామం మరియు మెట్ పెల్లి మండలం ఆత్మకూర్ గ్రామం లో ఉన్న ఇసుక రిచ్ వాగులను ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాలసీ ప్రకారం మాత్రమే ఇసుక రవాణా జరగాలని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని మైనింగ్ అధికారులకు ఆదేశించారు.ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా చేయాలని తెలిపారు.
అలాగే తహసీల్దార్ ల సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికపుడు నిఘా ఉంచాలని తెలిపారు. అలాగే అధికారుల సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకుని సీజ్ చేయాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్ తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో అమెరికా దేశస్థుడు ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి: డిసెంబర్ 31: (మన సాక్షి):**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం అమెరికా దేశస్థుడు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు ప్రమోద్ ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయకమిటీ సభ్యులు ఆయనను స్వామి వారి శేషవస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో అనుభూతినిచ్చిందన్నారు.

## గడువు తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం, డిసెంబర్ 31, మన సాక్షి**



కొల్చారం మండల పరిధిలో చిన్న ఘనపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్న తీరును మంగళవారం జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగ ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సర్వే ఇంటింటి కి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్న వివారాలు సంబంధిత డాక్యుమెంట్ల ను సేకరించి మొబైల్ యాప్ ద్వారా అడుగుతున్న అన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సర్వేలో మూడు ఫోటోలు తీసుకోవడం జరుగుతుంది ఒకటి ఇంటి యజమాని, రెండవది ఇంటిలోపల, మూడవది ఇంటిబయట .సర్వేయర్ సరిగా ఇంటిలోపల ఫొటో సరిగా తీయకపోవడం తో స్వయంగా జిల్లా పాలనాధికారి ఫొటో తీసి వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో ఒక లక్ష 91 వేల దరఖాస్తులు ప్రజాపాలన పెట్టుకోవడం జరిగిందనీ, నిన్నటి వరకు72% శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు.మిగితా 38% గడువు తేదీలోపు పూర్తి చేయాలనీ సంబంధిత ఎంపీడీవో లు, ప్రత్యేక అధికారులు, నిర్దేశం చేసి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సర్వేను సర్వేయర్ లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు తీసుకోవాలని, ఇందిరమ్మ కమిటి సభ్యులు తప్పకుండా ఈ సర్వేలో పాల్గొనాలని, సర్వేకు సంబంధించిన ప్రతి అవసరం ఉన్న డాక్యుమెంట్లను ఇంటి సభ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలని అన్నారు. అలాగే మున్సిపాలిటీల్లో కూడా ఈ సర్వే పూర్తి చేయాలనీ ఆదేశించారు.సర్వే అనంతరం ఐదు శాతం ఎంపీడీవో లు మున్సిపల్ కమిషనర్ లు సూపర్ చెక్ చేయడం జరుగుతుందని, సర్వే లో పేరు , వివరాలు, ఫొటో , తదితర సరిగా ఉందా లేదా చెక్ చేసిన తరువాత ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి విడతలో, రెండో విడత లో అర్హులు ఎంత మంది ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇల్లు మంజురయ్యే అవకాశం ఉంటుందని ఈ సర్వేకు మీరందరూ సహకరించాలని అన్నారు.ఇందిరమ్మ కమిటీ పంచాయతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలనీ అన్నారు.కుల్చారం మండలం గ్రామాలలో సందర్శించి ఇప్పటి వరకు ఎన్ని నమోదు చేశారని అడిగి
తెలుసుకొని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, తొందరపా టుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా నమోదు చేయాలని మొబైల్ యాప్ లో నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి , ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్టరు అడుగగా, యాప్ స్పీడ్ గానే ఉందని, ఫోటోలు సేవ్ అవుతున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. యాప్ లో సమస్యల పరిష్కారానికి జిల్లాస్థాయిలో ఈడియం సందీప్ అడిగి సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట కుల్చారం ఎంపీడీవో కృష్ణవేణి, సర్వేయర్లు , పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి:




శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**శంకర్‌పల్లి: డిసెంబర్ 31 మన సాక్షి**

తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేద కుటుంబాలకు సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మున్సిపల్ పరిధి ఆరవ వార్డులో వెరిఫికేషన్ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ వార్డులలో అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో వచ్చే విధంగా చూస్తానని అన్నారు. అధికారులు సర్వేలో అడిగిన ప్రశ్నలకు సహకరించాలని సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల రి వెరిఫికేషన్ సర్వే వేగవంతం చేయాలి



**శంకర్‌పల్లి: డిసెంబర్ 31: (మన సాక్షి):**

ఇందిరమ్మ ఇండ్ల రీ వెరిఫికేషన్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వే కార్యక్రమాన్ని 15 వార్డులలో వేగవంతం చేయాలన్నారు. దరఖాస్తుదారుల నుంచి నిజాలు రాబట్టాలని సూచించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా హరిప్రసాద్ నియామకం.

**కూకట్ పల్లి,డిసెంబర్ 31(మన సాక్షి ):**



తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జీడిమడ్ల హరిప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు హరిప్రసాద్ మంగళవారం వెల్లడించారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జిల్లా నాయకులు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడి తోపాటు తనకు మద్దతిస్తున్న పార్టీ పెద్దలు, సహకరిస్తున్న మిత్రులు సన్నిహితులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉంటానని, నీతి నిజాయితీగా వ్యవహరిస్తానని అన్నారు. సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీల సభ్యులతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని ప్రకటించారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా అంకిత భావంతో పని చేస్తానని స్పష్టం చేశారు.

## పిఆర్ సి ప్రకటన, పెండింగ్ బిల్లు వెంటనే మంజూరు చేయాలి

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ లను తక్షణమే పరిష్కరించాలి

**శంకర్‌పల్లి:డిసెంబర్ 31: (మన సాక్షి):**



టియుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శంకర్‌పల్లి మండలంలోని పలు పాఠశాలలు జడ్పిహెచ్ఎస్, పిఎస్ మహాలింగాపురం, పిఎస్ సింగాపురం, పిఎస్ పతేపూర్, పిఎస్ అయ్యప్పరెడ్డి గూడ, పిఎస్ అలంకన్ గూడ, జెడ్పిహెచ్ఎస్ పిఎస్ రావులపల్లి కలాన్, యూపీఎస్ చందిప్ప, ఎల్వర్తి, జడ్పిహెచ్ఎస్, పిఎస్ టంగుటూరు పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మునీర్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఉద్యోగుల కోసం ఎన్నో హామీలను ఇచ్చిందని, అధికారం వచ్చిన తర్వాత హామీల అమలులో తీవ్రమైన జాప్యం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే ఉపాధ్యాయులు ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డుపైకి ఎక్కి ఉద్యమాలు చేసే స్థితికి పరిస్థితి తీసుకువచ్చిందని అన్నారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నటువంటి పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలుపరచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదే విధంగా పెండింగ్లో ఉన్న డిఏలను కూడా వెంటనే మంజూరు చేయాలని, పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులకు సంబంధించి వారికి వచ్చే ఆర్థిక ప్రయోజనాలను తక్షణమే వారి ఖాతాలలో జమ చేయాలని, ఎన్నడు లేనివిధంగా జిపిఎఫ్ పార్టీ ఫైనల్ మెడికల్ బిల్లులు చాలా వరకు సంవత్సరంలో తరబడి విడుదల కాకపోవడం పై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం నిజమైన ఫ్రెండ్లీ ప్రభుత్వం అనిపించుకోవాలంటే ఈ సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విధులలో చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంజయ్య, శ్రీనివాస్ చారి, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పణిగిరి నుంచి సాగర్ వరకు బుద్ధిస్ట్ సర్క్యూట్ కి యాక్షన్ ప్లాన్

పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్.

**నేలకొండపల్లి, డిసెంబర్ 31 మన సాక్షి :**



ఫణిగిరి నుంచి నాగార్జున్ సాగర్ వరకు బుద్ధిస్ట్ సర్క్యూట్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ చేపడుతుందని పురారావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం ను రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ. సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి తో పాటు పురావాస్తు, టూరిజం అధికారులు మంగళవారం బౌద్ధక్షేత్రం ను సందర్శించారు. పర్యాటకుల ను ఆకర్షించేలా తగిన సౌకార్యలుచాడ అనే గ్రామంలో బుద్ధిస్ట్ కి పేమస్ అన్నారు. ఈ మధ్య నే అక్కడ తవ్వకాలు కూడ చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడి బౌద్ధక్షేత్రం ను అమరావతి తరహాలో అభివృద్ధి చేయాలని యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్రెడ్డి మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం పర్యాటక హబ్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బౌద్ధక్షేత్రం వద్ద. అన్ని సౌకార్యలు కల్పించి బుద్ధిస్టులు వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పర్యాటకులకు అనుగుణంగా అభివృద్ధి చేసే విషయం పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ ఇంజనీర్. నరసింహారావు, పర్యాటక శాఖ ఎస్ఈ. సరిత, జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, డీఈ రామకృష్ణ, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు. బచ్చలకూరినాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కొడాలి గోవిందరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కడియాల నరేష్, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆవేదన వ్యక్తం చేస్తున్న రాజేశ్వరి వృద్ధాశ్రమం నిర్వాహకులు.

**కూకట్పల్లి, డిసెంబర్ 31, మన సాక్షి.**



ఆల్విన్ కాలనీ డివిజన్ లోని రాజేశ్వరి వృద్ధ అనాధ ఆశ్రమం కి చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని నిర్వాహకులు వాపోయారు. గతంలో జి సత్తయ్య దగ్గర తాను 16 లక్షల రూపాయలు వెచ్చించి స్థలాన్ని కొన్నానని ఇప్పుడు అతని కుమారుడు నర్సింగ్ వచ్చి బెదిరింపులకు గురి చేయడమే కాకుండా దాడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తనకు బిజెపి నేతల అండ ఉందని తాను అడిగినంత డబ్బు ఇవ్వాలని లేదంటే స్థలాన్ని ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని నిర్వాహకులు వాపోయారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ అనాధ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నామని హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న అనాధ వ్యక్తులను వృద్ధులకు ఇక్కడ నివాసం కల్పిస్తున్నామని ఇప్పుడు ఇలా చేస్తే మేము ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు. గత కొన్ని రోజులుగా ఇలానే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇప్పటికే స్థానిక జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేశామని తమకు న్యాయం చేయాలని కోరారు

# తగ్గిన బంగారం, వెండి ధరలు..



బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్న వారి శుభవార్త. వరుసగా మూడు రోజుల పాటు పెరిగిన గోల్డ్ రేట్లు ఇవాళ కాస్త దిగివచ్చాయి. హైదరాబాద్ మార్కెట్లో 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.150 మేర తగ్గింది. దీంతో తులం రేటు రూ.71, 350 వద్ద ట్రేడవుతోంది. ఇక 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు రూ.160 మేర తగ్గడంతో తులం రేటు రూ. 77 వేల 840 వద్ద ట్రేడవుతోంది. ఇక కిలో వెండి రేటు ఇవాళ హైదరాబాద్ మార్కెట్లో రూ.100 తగ్గింది. దీంతో లక్ష దిగువకు చేరింది. రూ.99,900 వద్ద అమ్ముడవుతోంది.

# విమాన టికెట్లపై రూ.3000 తగ్గింపు..

ఎయిరిండియా ఆఫర్.. ఇంకో రెండ్రోజులే ఛాన్స్! విమాన ప్రయాణాలు చేసే వారికి మంచి ఆఫర్ అందించి ఎయిరిండియా. ఈ డిసెంబర్ 31 వరకు చేసే ప్రయాణాలపై డిస్కౌంట్లు అందిస్తోంది. ఆ బ్యాంక్ క్రెడిట్ కార్డులు ఉపయోగించి టికెట్లు బుక్ చేసుకుంటే రూ.3000 వరకు తగ్గింపు ఇస్తోంది. మరి ఈ ఆఫర్ గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి.

విమాన ప్రయాణికులకు బంపర్ ఆఫర్. దేశీయ దిగ్గజ ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియా





మరోసారి డిస్కౌంట్ ఆఫర్ పట్టుకొచ్చింది. విమాన టికెట్లపై భారీ తగ్గింపు అందిస్తోంది. ఈ ఆఫర్ డిసెంబర్ 31వ తేదీ వరకే అందుబాటులో ఉంటుంది. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డులు ఉపయోగించి టికెట్లు బుక్ చేసుకున్నట్లయితే గరిష్ఠంగా రూ.3 వేల వరకు తగ్గింపు పొందవచ్చని తెలిపింది. ఆఫర్ బట్టి ఈ డిస్కౌంట్ లభిస్తుంది. మరి ఏ రూట్లలో ఈ డిస్కౌంట్ వస్తుంది? ఆఫర్ వివరాలేంటి? అనేది తెలుసుకుందాం.ఎయిరిండియా తీసుకొచ్చిన ఆఫర్ ప్రకారం.. అర్హులైన ఐసీఐసీఐ బ్యాంక్ కస్టమర్లు ప్రత్యేక ఇన్‌స్టాంట్ డిస్కౌంట్ పొందవచ్చు. ఎయిర్ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎయిరిండియా మొబైల్ యాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే వారికి ఈ ఆఫర్ వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి. అలాగే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డుల ద్వారా మాత్రమే ఈ టికెట్లు బుక్ చేసుకోవాలి. ఈ ఆఫర్ డిసెంబర్ 31, 2024 వరకే అందుబాటులో ఉంటుంది.





## ఈ వారం మ్యూచువల్ ఫండ్స్‌లో 2 కొత్త పథకాలొస్తున్నాయ్..

**జనవరి 13 వరకే ఛాన్స్..!**

ఈక్విటీ పెట్టుబడులు పెట్టే వారిలో చాలా మంది మ్యూచువల్ ఫండ్స్ కొత్త స్కీమ్స్ కోసం చూస్తుంటారు. అలాంటి వారికి అలర్ట్. ఈ వారం మరో రెండు కొత్త ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్ కోసం వస్తున్నాయి. వాటిని సబ్‌స్క్రైబ్ చేసుకునేందుకు జనవరి 13వ తేదీ వరకే అవకాశం ఉంటుంది. మరి ఆ స్కీమ్స్ గురించి తెలుసుకుందాం.మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారా? కొత్తగా ఈక్విటీల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా? అందుకోసం మీరు న్యూ ఫండ్ ఆఫర్ కోసం చూస్తున్నారా? అయితే ఇది మీకోసమే. ఈ వారం ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీలు రెండు కొత్త ఫండ్లను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. కొత్త ఫండ్ ఆఫర్లలో ఇన్వెస్ట్ చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ఇటీవల ఎస్‌బీఐ వంటి దిగ్గజ ఏఎంసీలు పలు ఫండ్లలో కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేస్తున్నాయి. ఆర్‌బీఐ పరిమితిని మించి సబ్‌స్క్రైబ్ అయ్యే అవకాశం ఉందని, నిబంధనలు ఉల్లంఘించకూడదని ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాయి. ఈ క్రమంలో కొత్త ఫండ్లకు మంచి ఆదరణ లభించనుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.ఈ వారం అందుబాటులోకి వస్తున్న రెండు కొత్త ఫండ్లు వేరు వేరు కేటగిరీల్లో ఉన్నాయి. ఒకటి గిల్ట్ ఫండ్ కాగా మరొకటి థెమాటిక్ ఫండ్. మొదటిది బజాజ్ ఫిన్‌సర్వ్ మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ తీసుకొస్తున్న బజాజ్ ఫిన్‌సర్వ్ గిల్ట్ ఫండ్ ఈ కొత్త ఫండ్ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 30, 2024 రోజున ప్రారంభం కానుంది. ఇన్వెస్టర్లు ఈ స్కీమ్‌ని జనవరి 13, 2025 వరకు సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత యూనిట్ల కేటాయింపు ఉంటుంది. ఆ తర్వాత క్రయ విక్రయాల కోసం మళ్లీ మార్కెట్లో అందుబాటులోకి ఈ స్కీమ్ వస్తుంది.

# సహా.. పోస్టాఫీస్ స్కీమ్స్ వడ్డీ రేట్లు పెంపు?



చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో డబ్బులు జమ చేస్తున్న వారికి కొత్త సంవత్సరం కానుక అందించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు సమాచారం. పోస్టాఫీసు ద్వారా అందిస్తున్న సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సహా ఇతర సేవింగ్ స్కీమ్ వడ్డీ రేట్లు పెంచే సూచనలు కనిపిస్తున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్ 31 వ తేదీన దీనిపై ప్రకటన వెలువడవచ్చని తెలిపాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

చిన్న మొత్తాల పొదుపు పథకాలలో ఇన్వెస్ట్ చేస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వం కొత్త సంవత్సరం కానుక ఇవ్వనుందా? సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వంటి స్మాల్ సేవింగ్ స్కీమ్స్ వడ్డీ రేట్లను పెంచుతారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25కి సంబంధించిన నాలుగో త్రైమాసికానికి గానూ చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ త్వరలోనే ప్రకటించనుంది. ఇందులో పలు పథకాల వడ్డీ రేట్లు పెంపుపై ప్రకటన ఉంటుందని డిపాజిటర్లు భావిస్తున్నారు. అదే జరిగితే చాలా మంది అదనపు ప్రయోజనం కలగనుంది.

డిసెంబర్ 31వ తేదీన సమీక్ష..

ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక వ్యవహారాల విభాగం 2024-25 ఆర్థిక ఏడాదికి సంబంధించి నాలుగో త్రైమాసికంలో చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లను డిసెంబర్ 31వ తేదీన సమీక్షించనుందని తెలుస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికంలో వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకుండా స్థిరంగా కొనసాగించింది. గత రేట్లనే ఇస్తోంది. అయితే, పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన వంటి కీలక పథకాలపై వడ్డీ పెంచుతారని అంతా భావించారు. కానీ , అలా జరగలేదు. ఇప్పుడు మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. జనవరి 1, 2025 నుంచి మార్చి 31, 20225 వరకు నాలుగో త్రైమాసికంలో స్మాల్ సేవింగ్ స్కీమ్స్ వడ్డీ రేట్లు పెంచాలని పెట్టుబడిదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం సైతం ఈ విషయపై సానుకూలంగా ఉన్నట్లు సమాచారం.ప్రస్తుతం సూకన్య సమృద్ధి యోజనపై గరిష్ఠంగా 8.20 శాతం వడ్డీ అందిస్తోంది కేంద్రం. ఆ తర్వాత సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ పై 8.20 శాతం, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ పథకానికి 7.70 శాతం వడ్డీ ఇస్తోంది. ఇక కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ ద్వారా 7.50 శాతం, పోస్టాఫీస్ పొదుపు ఖాతాలపై 4 శాతం, ఏడాది టర్మ్ డిపాజిట్లపై 6.90 శాతం, రెండేళ్ల టైమ్ డిపాజిట్లపై 7 శాతం, మూడేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 7.10 శాతం, ఐదు సంవత్సరాల టైమ్ డిపాజిట్లకు 7.50 శాతం వడ్డీ అందిస్తోంది. ఇక 5 సంవత్సరాల టెన్యూర్ గల రికరింగ్ డిపాజిట్లకు 6.70 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.డిసెంబర్ మొదటి వారంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలో మరోసారి వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణం మరోసారి నిర్దేశిత పరిమితిని దాటిన క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వడ్డీ రేట్లలో కోత పెడుతుందని అంతా భావించారు. కానీ, అలా చేయలేదు. దీంతో డిపాజిటర్లకు మరి కొన్ని రోజులు అధిక వడ్డీ రేట్లు అందే అవకాశం ఉంది. ఈ క్రమంలో పోస్టాఫీసు పొదుపు పథకాల వడ్డీ రేట్లు పెంచుతారని డిపాజిటర్లు భావిస్తున్నారు. మరి ఈ చివరి త్రైమాసికానికి కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. గత కొన్ని త్రైమాసికాలుగా పీపీఎఫ్ స్కీమ్ వడ్డీ రేటును 7.10 శాతం వద్దే కొనసాగిస్తూ వస్తోంది. ఈసారి పెంచాలని డిమాండ్లు పెరుగుతున్నాయి.

# ఆ 9 కొత్త జిల్లాల ఏర్పాటు రద్దు..

## సర్కార్ సంచలన నిర్ణయం



రాజస్థాన్‌లో అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు రాజస్థాన్‌లో 50 జిల్లాలు, 10 డివిజన్లు ఉండగా.. తాజాగా ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ.. అందులో 9 జిల్లాలను, 3 డివిజన్లను రద్దు చేశారు. దీంతో ప్రస్తుతం ఆ రాష్ట్రంలో కేవలం 41 జిల్లాలు, 7 డివిజన్లు మాత్రమే ఉండనున్నాయి. గతంలో రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు.. అప్పటి ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్.. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలు, డివిజన్ల నుంచి.. 9 జిల్లాలు, 3 డివిజన్లను రద్దు చేస్తూ.. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం శనివారం సంచలన నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ నేతృత్వంలో శనివారం భేటీ అయిన రాజస్థాన్ కేబినెట్.. ఈ నిర్ణయానికి ఆమోద ముద్ర వేసింది. అశోక్ గెహ్లాత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా 17 జిల్లాలను, 3 డివిజన్లను ఏర్పాటు చేసింది. అయితే అందులో 9 జిల్లాలు, 3 డివిజన్లను తాజాగా తొలగిస్తూ రాజస్థాన్ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. రద్దు చేసిన డివిజన్లలో పాలి, సికార్, బన్స్వారా ఉన్నాయి. ఇక జిల్లాల విషయానికి వస్తే.. దూదు, కేక్రి, నీమ్‌కథానా, గంగాపూర్ సిటీ, జైపూర్ రూరల్, జోధ్‌పూర్ రూరల్, అనుప్‌గఢ్, సాంచోర్, షాపురా జిల్లాలను రాజస్థాన్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ నిర్ణయం తర్వాత రాజస్థాన్‌లో ప్రస్తుతం 41 జిల్లాలు, 7 డివిజన్లు ఉన్నాయి.గతంలో రాజస్థాన ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. కొత్తగా 17 జిల్లాలు ఏర్పాటు చేసింది. అందులో 9 జిల్లాలను తాజాగా బీజేపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఇక రాజస్థాన్ కేబినెట్ నిర్ణయాలను మంత్రులు సుమిత్ గోదారా, జోగారామ్ పటేల్.. మీడియా సమావేశంలో వివరించారు. రాజస్థాన్ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం.. డుడు, కేక్రీ, షాపురా, నీమ్‌కథానా, గంగాపూర్ సిటీ, జైపూర్ రూరల్, జోధ్‌పూర్ రూరల్, అనుప్‌గఢ్, సంచోర్ జిల్లాలను రద్దు చేసినట్లు వెల్లడించారు. ఇక బలోత్రా, ఖైర్తాల్-తిజారా, బీవార్, కోట్‌పుట్లీ-బహరోడ్, దిద్వానా-కుచమన్, ఫలోడి, డీగ్, సల్లుబర్ జిల్లాలు అలాగే కొనసాగుతాయని పేర్కొన్నారు.



# న్యూ ఇయర్ వేళ అయోధ్య హెూటళ్లకు భారీ గిరాకీ..

ఒక్కరోజుకు రూ.10 వేలు

మరో 3 రోజుల్లో కొత్త సంవత్సరం రానుంది. చాలా మంది రకరకాల ప్లాన్లు వేస్తూనే ఉన్నారు. కొందరు ఉన్న ప్రాంతంలోనే ఎంజాయ్ చేయాలనుకుంటే మరికొందరు మాత్రం వచ్చిన హాలిడేస్‌ను సద్వినియోగం చేసుకునేందుకు టూర్లకు వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. వీరిలో కొందరు పుణ్యక్షేత్రాలు వెళ్లానికి ప్రిపేర్ అవుతుండగా.. మరికొందరు హాలిడే స్పాట్‌లు, శీతాకాలం వేళ ప్రకృతిని ఆస్వాదించడానికి ఎక్కడికి వెళ్లాలి అనేది సెర్చ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అయోధ్య రామమందిర దర్శనం కోసం చాలా మంది ప్రణాళికలు వేసుకుంటున్నారు. న్యూ ఇయర్‌తోపాటు, మరికొన్ని రోజుల్లోనే అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగి ఏడాది పూర్తి కానున్న నేపథ్యంలో బాలరాముడిని దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అయోధ్యలో హెూటల్స్ మొత్తం బుకింగ్ అయినట్లు తెలుస్తోంది.కొత్త సంవత్సరం వేళ అయోధ్యకు వచ్చే భక్తుల కోసం.. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. బాలరాముడి దర్శనం కోసం భక్తులు భారీగా రానున్న నేపథ్యంలో దర్శన వేళలు పొడిగిస్తూ.. ఆలయ ట్రస్ట్ నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు అనేక ఏర్పాట్లు చేస్తున్నారు. రాములోరిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు స్వాగతం పలికేందుకు అంతా సిద్ధంగా ఉందని అయోధ్య హెూటల్ యజమానులు చెబుతున్నారు. జనవరి 15వ తేదీ వరకు హెూటల్ రూమ్స్ మొత్తం ముందుగానే బుక్ అయిపోయాయని స్థానిక హెూటల్ ఓనర్ అంకిత్ మిశ్రా తెలిపారు. చాలా తక్కువ హెూటల్ రూమ్స్ మాత్రమే ఉన్నాయని నేషనల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.ఇక న్యూ ఇయర్ సందర్భంగా అయోధ్యకు వచ్చే భక్తుల జేబులకు చిల్లు పెట్టేందుకు ఇదే సరైన సమయం అని కొందరు హెూటళ్ల ఓనర్లు ఆలోచిస్తున్నారు. దీంతో ఒక్కరోజుకు రూ.10 వేల వరకు రూమ్ ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో అయోధ్య పోలీసులు అలర్ట్ అయ్యారు. బాలరాముడి ఆలయం, హనుమాన్‌గఢి, లతాచౌక్, గుప్తర్ ఘాట్, సూరజ్‌కుండ్, ఇతర ప్రఖ్యాత స్థలాల వద్ద భారీగా భద్రతా ఏర్పాటు చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఎలాంటి అవాంఛిత ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఉత్తర్‌ప్రదేశ్‌లో చాలా ప్రసిద్ధ ఆలయాలు ఉన్నాయి. వారణాసి (కాశీ)లోని ఆలయాలను దర్శించుకునే భక్తుల కారణంగా.. ఉత్తర్‌ప్రదేశ్‌కు పర్యాటకులు భారీగా తరలివస్తూ ఉంటారు. ఇక ఈ ఏడాది జనవరి 22వ తేదీన ప్రారంభం అయిన అయోధ్య రామ మందిరంలో కొలువైన బాలరాముడిని దర్శించుకునేందుకు కూడా భక్తులు అయోధ్యకు క్యూ కడుతున్నారు. రామ మందిర ప్రారంభం తర్వాత మొదటి 6 నెలల్లో ఉత్తర్‌ప్రదేశ్‌కు పర్యాటకుల రాక గణనీయంగా పెరిగిందని యూపీ సర్కార్ వెల్లడించింది.

# మళ్లీ జైలుకు వెళ్లేందుకు నేను సిద్ధమే..



కాంగ్రెస్ పార్టీకి చెందిన సందీప్ దీక్షిత్ ఫిర్యాదు మేరకు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపాదించిన సంక్షేమ పథకాలపై లెఫ్టినెంట్ గవర్నర్ విచారణకు ఆదేశించారు. ఈక్రమంలోనే ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్.. కాంగ్రెస్, బీజేపీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి తమను ఎదుర్కొనే ధైర్యం లేకే కాంగ్రెస్‌ను అడ్డం పెట్టుకుంటుందని ఆరోపించారు. అలాగే తమను ఓడించేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి పని చేస్తున్నాయని వివరించారు. ఢిల్లీ ఎన్నికలకు ముందు మహిళలు, వృద్ధుల కోసం తాము తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ఆపడానికి రెండు పార్టీలు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.సందీప్ దీక్షిత్ చేసిన ఫిర్యాదులో మొత్తం మూడు అంశాలు ఉన్నాయి. అందులో మొదటిది అర్హులైన మహిళా ఓటర్లకు 2100 రూపాయలు అందజేస్తామని ఆప్ ప్రకటించడం. రెండోది ఢిల్లీలోని కాంగ్రెస్ అభ్యర్థుల నివాసాల్లో పంజాబ్ కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారులు పని చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయనడం. ఎన్నికలకు ముందు పంజాబ్ నుంచి ఢిల్లీకి నగదు బదిలీ అయిందనేది మూడో అంశం. వీటిపై స్పందించిన అరవింద్ కేజ్రీవాల్.. ఈ ఆరోపణలను తోసిపుచ్చారు.

ముఖ్యంగా మహిళా సమ్మాన్ కార్డు, సంజీవని యోజన పథకాలు.. ఎన్నికల వాగ్దానాలు మాత్రమే అని.. అమలు కార్యక్రమాలు కాదని మరోసారి తేల్చి చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత మహిళలకు రూ.2100 ఇవ్వడంతో పాటు 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తామని అరవింద్ కేజ్రీవాల్ మరోసారి వెల్లడించారు. అయితే ఈ రెండు పథకాల కోసం అనేక మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని కూడా తెలిపారు.దీంతో భయాందోళనకు గురవుతున్న బీజేపీ.. ఈ రెండు పథకాల నమోదును ఆపేందుకు చేయాల్సిన అన్ని కుట్రలను చేస్తోందన్నారు. రౌడీలను సైతం పంపిస్తున్నారని ఆరోపించారు. బీజేపీకి మహిళలు, వృద్ధుల సంక్షేమం అక్కర్లేదని.. అందువల్లే ఆప్ ఇచ్చిన ఎన్నికల హామీలు ఉత్తవే అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. అలాగే ఢిల్లీ ప్రజలు తమ పేర్లను మోదు చేసుకోవడం ఆపొద్దని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. ఢిల్లీ ప్రజల కోసం తాను మరోసారి జైలుకు వెళ్లేందుకు అయినా సిద్ధమేనని చెప్పుకొచ్చారు. ప్రజలు ఏం చేసినా, ఎక్కడికి పంపినా వెళ్లేందుకు సిద్ధమైన తాను.. ప్రజల కోసం ఎప్పుడూ పోరాడుతూనే ఉంటానని వివరించారు. 2025 ఫిబ్రవరి నెలలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలోనే ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. పరస్పర ఆరోపణలు చేసుకుంటూ ప్రజల నమ్మకాన్ని పొందేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి.

## గంటకు 450 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే రైలు.. ఖర్చు తక్కువ, స్పీడు ఎక్కువ!



మరో హైస్పీడ్ రైలును చైనా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రైలుకు నిర్వహించిన ట్రయల్ రన్‌లో ఏకంగా గంటకు 453 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి.. అబ్బురపరిచినట్లు అధికారులు వివరించారు. సీఆర్450గా పిలిచే ఈ హైస్పీడ్ రైలుకు ఆదివారం చైనా రాజధాని బీజింగ్‌లో ట్రయల్స్ నిర్వహించారు. గంటకు 400 కిలోమీటర్ల వేగంతో ఈ సీఆర్450 రైలు.. పట్టాలపై పరుగులు తీసినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు.. ఈ రైలు మిగిలిన రైళ్ల కంటే డిజైన్ విషయంలో చాలా మార్పులు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు. అధిక వేగంతో వెళ్లేందుకు దాని ఆకృతిలో మార్పు చేసినట్లు తెలిపారు.ఈ సీఆర్450 రైలు చూడడానికి చాలా సన్నగా, బుల్లెట్ లాంటి ఆకారంతో ఉంటుందని చైనా రైల్వే అధికారులు చెప్పారు. ఈ రైలు అత్యధికంగా గంటకు 450 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని తెలిపారు.

# అమెరికాలో జాబ్ వదిలేసి 100 కోట్ల టర్నోవర్..

కష్టాన్ని నమ్ముకుంటే ప్రతిఫలం ఉంటుందని ఎందరో నిరూపించారు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే కథ అలాంటిదే. ఎక్కడో రాజస్థాన్ భరత్‌పుర్‌లో పుట్టిన అహానా గౌతమ్.. అమెరికాలో జాబ్ చేసింది. తర్వాత బిజినెస్ స్టార్ట్ చేయాలనే ఆలోచనతో మంచి ఉద్యోగం వదిలేసింది. ఆ చిన్న ఆలోచనతో ఇప్పుడు ఏకంగా రూ. 100 కోట్ల విలువ గల కంపెనీని సృష్టించడం విశేషం. అదే ఓపెన్ సీక్రెట్. ఇదెలా ప్రారంభమైంది. ఇంతకీ అదేం బిజినెస్ అనేది చూద్దాం.

కృషి ఉంటే మనుషులు రుషులవుతారు అన్నాడో కవి. నిజంగానే మనం ఏదైనా కష్టపడి పనిచేస్తే విజయం దానంతటదే వస్తుందని చాలా మంది చెబుతుంటారు. ఏదైనా పని చేయాలనుకొని.. దాని కోసం పూర్తిగా కష్టపడితే కచ్చితంగా విజయం సాధించవచ్చు. చాలా మంది చదువు పూర్తయ్యాక మంచి ఉద్యోగం సాధించాలని కలలుగంటారు. విదేశాల్లో మంచి ఉద్యోగం.. మంచి శాలరీ ఉంటే ఎవరైనా వదులుకోవాలనుకుంటారా? అయితే చాలా మంది పెద్ద పెద్ద ప్యాకేజీల్ని వదులుకొని.. చిన్న చిన్న ఆలోచనలతో స్టార్టప్స్ ప్రారంభించిన వారు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే అహానా గౌతమ్ కూడా అదే కోవలోకి వస్తుంది. రాజస్థాన్ భరత్‌పూర్ వాసి అయిన ఈమె అమెరికాలో మంచి ఉద్యోగం వదిలేసి స్వయంగా తానే ఒక స్టార్టప్ ప్రారంభించింది. ఆ కంపెనీ విలువ ఇప్పుడు ఏకంగా రూ. 100 కోట్లు దాటడం విశేషం. 30 ఏళ్ల వయసులోపే ఈ ఘనత సాధించిన యువతిగా నిలిచింది. ప్రస్తుతం బిజినెస్ వరల్డ్‌లో ఈమెకు ఒక ప్రత్యేకమైన స్థానం కూడా ఉంది.

**స్టార్టప్ ఎలా ప్రారంభించారంటే?**

అహానా అమెరికాలో ఉన్నప్పుడు బాగా బరువు పెరిగింది. అప్పుడు ఆమె ఒక హెల్దీ ఫుడ్ స్టోర్‌కు వెళ్లింది. అప్పుడే ఆమెకు హెల్దీ ఫుడ్ ప్రాముఖ్యత తెలిసొచ్చింది. అక్కడ స్టోర్‌లో ఎలాంటి జంక్ ప్రొడక్ట్స్ లేకపోవడం చూసి ఆశ్చర్యపోయింది. భారత్‌లో ఇలా ఎందుకు లేదా అని ఆలోచించింది. ఆ ఆలోచనే ఇప్పుడు స్టార్టప్ పెట్టేందుకు పునాది వేసింది. దీంతో హెల్దీ స్నాక్స్ బిజినెస్ స్టార్ట్ చేసింది. అమెరికాలో జాబ్ వదిలేసి తన తల్లి సపోర్ట్‌తో 2019లో బిజినెస్ వెంచర్ ఓపెన్ సీక్రెట్ ప్రారంభించింది. ఆమె తల్లి పెట్టుబడి, మద్దతుతోనే ఇది సాధ్యమైందని అహానా పలు సందర్భాల్లో చెప్పింది కూడా. సెక్టార్‌లో పనిచేసిన అనుభవం ఉన్న అహానాకు.. శుద్ధి చేసిన పంచదార, పిండి వాటి గురించి బాగా తెలుసు. అందుకే ఆమె తన ప్రొడక్ట్స్‌లో ఎలాంటి పిండి, పామాయిల్ వంటివి ఉంచొద్దని నిర్ణయించుకుంది. పూర్తి జంక్ ఫ్రీ ఫుడ్ ఆఫర్ చేసిందన్నమాట. ఈ స్నాక్స్‌లో విపరీతమైన పోషకాలు ఉండేలా చూసుకుంది. ప్రస్తుతం ఎన్నో స్టోర్లలో ఈ ఓపెన్ సీక్రెట్ ప్రొడక్ట్స్ అందుబాటులో ఉన్నాయి. స్వయంగా ఈ కంపెనీ కూడా వెబ్‌సైట్ నడుపుతోంది. ఇంకా ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా కొనుగోలు చేయొచ్చు.

**అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు..**



ఓపెన్ సీక్రెట్ ఫౌండర్, సీఈఓ అయిన అహానా గౌతమ్ హార్డ్ వర్క్‌కు ఇప్పుడు భారత్ సహా ప్రపంచ స్థాయిలో గుర్తింపు దక్కుతోంది. అంతర్జాతీయ స్థాయిలో.. భారత స్టార్టప్స్‌కు కూడా చోటు దక్కుతుందన్న దానికి ఆమె స్థాపించిన కంపెనీనే నిదర్శనం అని చాటింది. చిన్న ఆలోచనతో బిజినెస్ ప్రారంభించి మూడేళ్లలోనే రూ. 100 కోట్ల టర్నోవర్ దాటించడం విశేషం. ఆమె చదువు విషయానికి వస్తే 2010లో ఐఐటీ బాంబేలో కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో బీటెక్ డిగ్రీ పొందింది. తర్వాత పైచదువుల కోసం అమెరికా వెళ్లింది. హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో పూర్తి చేసింది. తర్వాత పలు ఉద్యోగాలు చేసింది.

# నెలకు రూ. 3 వేలు చాలు..

స్టాక్ మార్కెట్ల కంటే మ్యూచువల్ ఫండ్లలో రిస్క్ కాస్త తక్కువ ఉంటుంది. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందుకోవచ్చని నిపుణులు చెబుతుంటారు. ఇక్కడ కాంపౌండింగ్ ఇంట్రెస్ట్ అనేది రాబడి పెరగడంలో కీలకంగా వ్యవహరిస్తుందన్న సంగతి తెలిసిందే. మ్యూచువల్ ఫండ్లలో సిప్ పెట్టుబడులతో దీర్ఘకాలంలో ఎంత రిటర్న్స్ పొందొచ్చో చూద్దాం. నెలకు ఎంత కడితే ఎంతొస్తుందో తెలుసుకుందాం.



స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే వారికి ఓపిక ముఖ్యం. అయితే ఇక్కడ రిస్క్ చాలానే ఉంటుంది. షేర్లు ఎక్కువగా ఫ్లక్చువేట్ అవుతుంటాయన్న సంగతి తెలిసిందే. అయితే స్టాక్ మార్కెట్లపై ఆసక్తి ఉన్న వారు నేరుగా స్టాక్స్‌లోనే ఇన్వెస్ట్ చేయాల్సిన అవసరం లేదు. మ్యూచువల్ ఫండ్లలో సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పెట్టుబడులు పెట్టి ప్రయోజనం పొందొచ్చు.

దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో నగదు సమకూర్చుకోవాలంటే సిప్ పెట్టుబడి అనేది ఒక మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. ఇక్కడ సిప్ (మ్యూచువల్ ఫండ్లు) పెట్టుబడి విధానంలో కాంపౌండింగ్ ఇంట్రెస్ట్ (చక్రవడ్డీ) అంటే వడ్డీపై వడ్డీ వస్తుంది. దీంతో ప్రతి ఏటా రాబడి పెరుగుతూనే ఉంటుందని చెప్పొచ్చు. అందుకే చాలా మంది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెడుతుంటారు.

మ్యూచువల్ ఫండ్లు అంటే.. ఇక్కడ నేరుగా స్టాక్ మార్కెట్లలో మనం పెట్టకుండా.. మన దగ్గర నిధులతో మ్యూచువల్ ఫండ్ కంపెనీలు నిర్దిష్ట స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంటాయి. అలా మన రాబడి పెరుగుతుంటుంది. ఆర్థిక క్రమశిక్షణ ఉన్న వారు నెలనెలా కొంత మొత్తంలో పెట్టుబడి పెడుతుంటే మన రిటర్న్స్ పెరుగుతుంటాయి. సిప్ పెట్టుబడులతో భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి. 60 ఏళ్ల తర్వాత స్థిర ఆదాయం పొందొచ్చు.

**నెలనెలా ఎంత పెట్టుబడి పెట్టాలి?**

ఉదాహరణకు మీరు 25 ఏళ్ల వయసులో ఉన్నారనుకుందాం. మీరు ఇప్పుడు నెలనెలా రూ. 3 వేల పెట్టుబడితో సిప్ ప్రారంభించాలి.

ఇలా లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పెద్ద మొత్తంలో మీ పెట్టుబడి మాత్రమే కాకుండా రిటైర్మెంట్ తర్వాత స్థిరంగా ఆదాయం అందుకోవచ్చు. 25 ఏళ్ల వయసులో నెలకు రూ. 3 వేల చొప్పున పెట్టుబడి పెట్టాలి. ప్రతి ఏటా 5 శాతం పెట్టుబడి పెంచుకుంటూ పోతూ 35 సంవత్సరాలు ఇన్వెస్ట్ చేయాలి. 35వ సంవత్సరం వరకు మీ ప్రతి నెలా పెట్టుబడి అనేది రూ. 15,760 కి చేరుతుంది. అంటే ఇక్కడ సిప్ ద్వారా తొలుత ఏడాదికి రూ. 36 వేల పెట్టుబడి 35వ సంవత్సరంలో రూ. 1.89 లక్షలకు చేరుతుంది. సగటున ఏడాదికి 12 శాతం రిటర్న్స్ అంచనా వేసినా కూడా 35 సంవత్సరాల్లో చూస్తే మీ మొత్తం పెట్టుబడి రూ. 32.51 లక్షలు కాగా.. ఇక్కడ రిటర్న్స్ రూ. 2.99 కోట్లుగా ఉంది. అంటే 35 ఏళ్ల పెట్టుబడులతో మీ దగ్గర రూ. 3 కోట్లు ఉంటాయి. ఈ పెద్ద మొత్తాన్ని రిటైర్మెంట్ ఫండ్‌లో పెట్టినా లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టినా తర్వాత ప్రతి నెలా చేతికి రూ. 1.50 లక్షల వరకు పొందొచ్చు.

# ఐటీ ఉద్యోగులకు కంపెనీల వార్నింగ్.. ఇదే లాస్ట్ ఛాన్స్..



ఐటీ ఉద్యోగులకు మంచి రోజులు ముగిసినట్లే కనిపిస్తోంది. కొవిడ్ విజృంభించినప్పటి నుంచి వర్క్ ఫ్రమ్ హోం చేసిన ఉద్యోగులు.. ఇప్పుడు ఆఫీసులకు తప్పక రావాల్సిన పరిస్థితి. ఇప్పటికే పలు కంపెనీలు ఆఫీసులకు రావాలని ఉద్యోగులకు వార్నింగ్ కూడా ఇస్తున్నాయి. మరోవైపు లేఆఫ్స్ ఆందోళన కలిగిస్తుండగా.. ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉద్యోగులు ఉన్నారు. కొంతకాలంగా భారత దిగ్గజ ఐటీ కంపెనీలు ఒడుదొడుకుల్లో ఉన్నాయి. ఆర్థిక మందగమనం నేపథ్యంలో.. పెద్ద పెద్ద ఆర్డర్లు లేక సతమతం అవుతున్నాయి. దీంతో ఖర్చుల్ని తగ్గించుకునే ప్రణాళికలో ఉన్నాయి. దీంట్లో భాగంగానే ఒకవైపు లేఆఫ్స్ చేస్తూ.. మరోవైపు ఉద్యోగుల్ని ఆఫీసులకు రప్పిస్తున్నాయి. మార్చి చివరికల్లా ఉద్యోగులు వారంలో 5 రోజులు ఆఫీసులకు వచ్చి పనిచేయాలని.. లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పింది అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%బజూ%). వారికి ఇదే లాస్ట్ ఛాన్స్ అని చెప్పింది. వాస్తవానికి గతేడాది అక్టోబర్ నుంచి 5 రోజుల పని తప్పనిసరి చేసినా ఉద్యోగులు అంతా ఇది పాటించడం లేదు. ఇక ఉద్యోగులు వారంలో కనీసం 3 రోజులు.. ఫ్రెషర్స్ 5 రోజులూ ఆఫీసులకు రావాల్సిందేనని చెప్పింది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్. ఇవి మాత్రమే కాదు.. ఇతర ఐటీ సంస్థలు ఇన్ఫోసిస్, విప్రో, ఒరాకిల్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోం విధానానికి స్వస్తి పలకాలని చూస్తున్నాయి. వర్క్ ఫ్రమ్ హోంతో ఉత్పాదకత ఏం తగ్గలేదని కరోనా సయంలో పేర్కొన్న కంపెనీలే ఇప్పుడు.. ఆఫీసులకు వచ్చి టీమ్‌గా పనిచేస్తేనే వినూత్నత, ఉత్పాదకత పెరుగుతాయని చెబుతుండటం విశేషం. ఇప్పటికే టెక్ రంగంలో నియామకాలు తగ్గడం సహా విదేశాల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు లేఆఫ్స్‌కు గురవుతున్న తరుణంలో ఇక్కడి ఉద్యోగులు కంపెనీల ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటున్నారు. ఇక ఊళ్ల నుంచి ఉద్యోగుల కుటుంబాలు తరలి వస్తున్న నేపథ్యంలో.. ఐటీ కంపెనీల సమీప ప్రాంతాల్లో ఇళ్ల అద్దెలు పెరిగిపోతున్నాయి. మునుపటి వైభవం కనిపిస్తోంది. కొవిడ్‌కు చాలా కంపెనీలు ఉద్యోగులకు పూర్తి స్థాయిలో వర్క్ ఫ్రమ్ హోం అవకాశం ఇవ్వగా.. ఇంకొన్ని మాత్రం వారంలో కొన్ని రోజుల పాటు వర్క్ ఫ్రమ్ హోం వెసులుబాటు కల్పించాయి. అప్పట్లో పలు ఐటీ కంపెనీలు నిర్వహణ వ్యయాలు తగ్గించుకునేందుకు.. అద్దె భవనాల్ని ఖాళీ చేశాయి. తర్వాత హైబ్రిడ్ మోడల్ అమలు చేశాయి. ఇప్పుడు పూర్తిగా ఆఫీసులకు రావాలని ఒత్తిడి చేస్తుండగా.. ఉద్యోగులకు మరో దారి లేకుండా పోయింది. ఆశించిన స్థాయిలో కొత్త ప్రాజెక్టులు లేకుంటే.. మన దగ్గర కూడా పరిస్థితులు శరవేగంగా మారే ప్రమాదం ఉంది. మరోవైపు కృత్రిమ మేధ ప్రభావంపై అంచనాలు మాత్రం ఇంకా కలవరపెడుతున్నాయి. కొత్త నియామకాలు తగ్గినందున.. ఉద్యోగులు ఇతర కంపెనీలకు మారదామనుకున్నా ఆశాజనక పరిస్థితులు మాత్రం కనిపించడం లేదు. రోజూ ఆఫీసులకు రావడానికి ఎక్కువ శాతం ఉద్యోగులు మాత్రం ఆసక్తి చూపించట్లేదట. ముఖ్యంగా 25 నుంచి 34 ఏళ్ల మధ్య వయసు ఉద్యోగులు విముఖత ప్రదర్శిస్తున్నట్లు ఒక సర్వేలో తేలింది.

# ఇడ్లీ, చనా మసాలతో జీవవైవిధ్యానికి ముప్పు!



ఆహారం ప్రతి జీవికి ప్రాథమిక అవసరం. ఒక్కో జీవికి ఒక్కో రకమైన ఆహారపు అలవాటు ఉంటుంది. కానీ ఏదో ఒక దశలో ఒక ప్రతి జీవి ఇంకో జీవికి ఆహారంగా ఉపయోపడటం ఈ ఆవరణ వ్యవస్థలోని ప్రత్యేక లక్షణం. ఆ మన ఆహారపు అలవాట్లు జీవవైవిధ్యానికి విఘాతం కలిగిస్తున్నాయి. గతంలో మాంసాహారం వల్లే పర్యావరణానికి ముప్పు ఉందని పలు అధ్యయనాలు తేల్చి చెప్పాయి. తాజాగా, శాకాహారం కూడా తక్కువేం కాదని వెల్లడయ్యింది. భారతీయులు ముఖ్యంగా దక్షిణాదివాసులు ఇష్టంగా తినే బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీదే అగ్రస్థానం. వేడి వేడి ఇడ్లీలో.. కొద్దిగా నెయ్యి, కారంపొడి తగిలించి, కొబ్బరి చట్నీతో తింటే.. ఆహా ఆ రుచి మాటల్లో చెప్పలేం. మరి అలాంటి ఇడ్లీ వల్ల జీవవైవిధ్యానికి ముప్పు పొంచి ఉందా? అంటే అవునని అంటోంది ఓ అధ్యయనం. కేవలం ఇడ్లీ మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా 151 వంటకాలు జీవ వైవిధ్యానికి ముప్పుగా పరిణమించాయని తాజా అధ్యయనం వెల్లడించింది. వాటిలో ఇడ్లీతోపాటు పలు భారతీయ వంటకాలు ఉన్నాయి. చనా మసాలా, రాజ్మా, చికెన్ జాల్‌ఫ్రెజి వంటివి పర్యావరణానికి ముప్పుగా పరిణమించే మొదటి 25 వంటకాల్లో ఉండటం గమనార్హం. వైవిధ్యానికి విఘాతం కలిగించే వంటకాల జాబితాలో స్పానిష్ రోస్ట్ ల్యాంబ్ డిష్ 'లెచాజో' అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానంలో బ్రెజిల్‌కు చెందిన మీట్ సెంట్రిక్ ఆఫెరింగ్స్ ఉండగా.. ఇడ్లీ ఆరో స్థానంలో, రాజ్మా కూర ఏడో స్థానంలో ఉన్నాయి. ఈ అధ్యయన ఫలితాలను సింగపూర్ యూనివర్సిటీ ఎలిస్సా చెంగ్ అండ్ కొలీగ్స్ ఆధ్వర్యంలో నడిచే ఓపెన్ యాక్సెస్ జర్నల్ ప్లాస్ (పీఎల్‌వోఎస్)లో ప్రచురించారు. అయితే,మాంసాహార వంటకాలతో పోల్చితే శాకాహారులు, శాకాహార వంటకాలు తక్కువ జీవ వైవిధ్య ఫుట్‌ప్రింట్స్ కలిగి ఉండటం ఆశ్చర్యకరం. కానీ, బియ్యం, పప్పుధాన్యాల ఆధారిత వంటకాలు కూడా అధిక స్కోరు సాధించడం శాస్త్రవేత్తలను విస్మయానికి గురిచేసింది. 'భారత్‌లో ఎక్కువగా వినియోగించే చిక్కుళ్లు, బియ్యం వంటివి ఎక్కువ ప్రభావం చూపుతున్నట్టు వెల్లడికావడం ఆశ్చర్యాన్ని కలిగించాయి.. కానీ వాటి దాని గురించి ఆలోచించినప్పుడు అర్ధమవుతుంది' అని అధ్యయనం పేర్కొంది. వ్యవసాయం క్షేత్రాల్లో క్షీరదాలు, పక్షులు, ఉభయచర జీవులపై పడే ప్రభావాన్ని కరాస్కో, అతడి సహచరులు అంచనా వేశారు. బియ్యం, పప్పుధాన్యాలతో కూడిన ఆహారం వల్ల జీవ వైవిధ్యంపై అధిక ప్రభావం పడుతుందని అధ్యయనంలో తేలింది. మన దేశంలో ధాన్యం, పప్పు ధాన్యాల సాగుకు తరచుగా భూమార్పిడి అవసరమని, ఈ కారణంగా అనేక జీవజాతులు ఆవాసాలు కోల్పోతున్నా యని అధ్యయనం ఆందోళన వ్యక్తం చేసింది. ఆహారం ఎంపిక సాధారణంగా రుచి, ధర, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది, అయితే వంటకాలకు జీవవైవిధ్య ప్రభావ స్కోర్‌లను కేటాయించే అధ్యయనాలు పర్యావరణ స్పృహ ఉన్న వ్యక్తులు తమ ఆహార ఎంపికలను రూపొందించడంలో సహాయపడతాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ప్రధానంగా వ్యవసాయాన్ని విస్తరించడం వల్ల ఏర్పడే ఆవాసాలు, జీవవైవిధ్య నష్టం గురించి ఆందోళనల నేపథ్యంలో ఈ అధ్యయనం రావడం గమనార్హం. కుటుంబ సగటు ఆహార వినియోగం దాని పర్యావరణ ప్రభావంలో 20 నుంచి 30 శాతం వరకు ఉంటుందని మునుపటి అధ్యయనం అంచనా వేసింది. 'మా విశ్లేషణలో జీవవైవిధ్య ముప్పు ఆ వంటకాన్ని ఉత్పత్తి చేయడానికి కనీసం పాక్షికంగా ప్రభావితమైన జాతుల మొత్తాన్ని లెక్కించింది' అని కరాస్కో చెప్పారు. ఆ వంటకాన్ని తినడం ద్వారా మనం ఎన్ని జాతులను అంతరించిపోయేలా చేస్తున్నామో ఒక అవగాహన కల్పిస్తుందని వ్యాఖ్యానించారు. అయితే, గతంలో పలు అధ్యయనాలు మాంసాహార ఆహారం వల్ల పర్యావరణానికి ముప్పు ఉందని హెచ్చరించాయి.

# అన్నీ తెలిసే సిరియాకు ప్రయాణం.. 'ఐసిస్ పెళ్లికూతురి'కి మరోసారి షాకిచ్చిన కోర్టు

ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐసిస్) ఉగ్రవాదులను నరరూప రాక్షసులుగా చెబుతారు. 2015 నుంచి వారి అరాచకాలు రోజు రోజుకూ శ్రుతిమించుతున్నాయి. ఆన్‌లైన్ ద్వారా వివిధ దేశాలకు చెందిన యువత ఆకర్షించి, ఉగ్రవాదులుగా మార్చుతున్న ఘటనలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇక, ఐసిస్ ఉచ్చులో పడి ఎంతో మంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అలాంటి వారిలో యూకేకు చెందిన షమీమా బేగం అనే యువతి కూడా ఒకరు.

పదిహేనేళ్ల వయసులో సిరియాకు పారిపోయి ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలో చేరిన బ్రిటన్‌కు చెందిన షమీమా బేగం.. తిరిగి యూకే పౌరసత్వం కోసం న్యాయపోరాటం చేస్తోంది. ఇస్లామిక్ ఉగ్రవాదిని వివాహం చేసుకున్న ఆమెను 'ఐసిస్ పెళ్లికూతురు'గా వ్యవహరించేవారు. తనను తిరిగి బ్రిటన్ పౌరురాలిగా గుర్తించాలని కోరుతూ షమీమా బేగం వేసిన పిటిషన్‌ను 'స్పెషల్ ఇమిగ్రేషన్ అప్పీల్స్ కమిషన్ గతంలో తిరస్కరించింది. తాజాగా, అప్పీల్ కోర్టు ఎస్ఐఏసీ తీర్పుతో ఏకభవించింది. ఆమె అన్నీ తెలిసే సిరియాకు వెళ్లి ఉగ్రవాదులతో చేరాలని నిర్ణయం తీసుకుందని వ్యాఖ్యానించింది. 'షమీమా బేగంను ఇతరులు ప్రభావితం చేసి ఉండొచ్చు..



కానీ, సిరియాకు వెళ్లి ఉగ్రవాద సంస్థలో చేరే అంశంలో అన్నీ తెలిసే నిర్ణయం తీసుకున్నారు' అని పేర్కొంది. 24 ఏళ్ల షమీమా ప్రస్తుతం ఉత్తర సిరియాలోని శరణార్థి శిబిరంలో తలదాచుకుంటోంది. బంగ్లాదేశ్ సంతతికి చెందిన షమీమా బేగం 2015 ఫిబ్రవరిలో యూకే నుంచి సిరియాకు వెళ్లిపోయింది. తూర్పు లండన్‌లోని బెథ్నల్ గ్రీన్ పాఠశాలలో చదువుతున్న ఆమె వయసు అప్పటికి 15 ఏళ్లు. ఆమె వెంట మరో ఇద్దరు బాలికలు కూడా వెళ్లారు. అక్కడే డచ్‌కు చెందిన ఐసిస్ ఉగ్రవాది యగో రీడ్జిక్‌ను పెళ్లి చేసుకుంది. దాంతో షమీమాను 'ఐసిస్ పెళ్లికూతురు' అని పిలిచేవారు. వీరికి ముగ్గురు పిల్లలు పుట్టినా.. ఒక్కరు కూడా దక్కలేదు. అయితే, 2019 ఫిబ్రవరిలో సిరియా శరణార్థుల శిబిరంలో ఆమె ప్రత్యక్షం కావడంతో బ్రిటన్ హోంశాఖ ఆమె పౌరసత్వాన్ని రద్దు చేసింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆమె కోర్టును ఆశ్రయించింది. అయితే, తిరిగి స్వదేశంలో అడుగుపెట్టడానికి షమీమాకు అవకాశం కల్పించకూడదంటూ 2021లో యూకే సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. జాతీయ భద్రత ముందు ఏదీ ప్రధానం కాదని, ఆమె పౌరసత్వాన్ని రద్దు చేయడం సబబేనని హోంశాఖ నిర్ణయాన్ని సమర్ధించింది. దీనిపై ఆమె అప్పీల్‌కు వెళ్లగా 2022లో తన నిర్ణయం సరైందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో స్పెషల్ ఇమిగ్రేషన్ అప్పీల్స్ కమిషన్ ఆశ్రయించిన షమీమా.. తాను మానవ అక్రమ రవాణా బాధితురాలిగా చెప్పుకొంది. అయితే, పౌరసత్వం రద్దుకు హోంశాఖ ఈ విషయాన్ని పరిగణించాల్సిన అవసరం లేదని కమిషన్ తీర్పు చెప్పింది. దీన్ని సవాల్ చేయగా మరోసారి న్యాయమూర్తులు ఏకగ్రీవంగా తీర్పును సమర్ధించారు. షమీమా బ్రిటీష్ పౌరసత్వాన్ని తొలగించే నిర్ణయం కఠినమైందా లేదా ఆమె తన దురదృష్టానికి బలైందా అని నిర్ణయించడం న్యాయస్థానం పని కాదు అని వ్యాఖ్యానించారు. 'షమీమా బేగం ఇతరులతో ప్రభావితమై ఉండొచ్చు.. ఎవరైనా నియంత్రించి ఉండొచ్చు.. కానీ అన్నీ తెలిసిన తర్వాతే సిరియాకు వెళ్లి ఐసిస్‌తో జతకట్టడానికి నిర్ణయం తీసుకుంది' అని న్యాయమూర్తి జస్టిస్ డేమ్ స్యూ కార్ అన్నారు. మరోవైపు, ఆమె బంగ్లాదేశ్ పాస్‌పోర్ట్ కోరుతుందని బ్రిటన్ ప్రభుత్వం పేర్కొంది. కానీ, ఆమె కుటుంబసభ్యులు మాత్రం యూకే పౌరురాలైన తమ కుమార్తె బంగ్లాదేశ్ పాస్‌పోర్ట్ ఎప్పుడూ కోరలేదని చెప్పింది.

# తెలుగమ్మాయి జాహ్నవి యాక్సిడెంట్ కేసు..

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాకు చెందిన కందుల జాహ్నవి 2023 జనవరి 23న సియాటెల్‌లోని పోలీసు పెట్రోలింగ్ వాహనం ఢీకొని మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాదానికి కారణమైన పోలీసు అధికారి కెవిన్ డవేపై నేరాభియోగాలు మోపడం లేదని అమెరికా అధికారులు ఇటీవల ప్రకటించారు. సాక్ష్యాధారాలు లేకపోవడమే అందుకు కారణమని కింగ్ కౌంటీ ప్రాసిక్యూటింగ్ కార్యాలయం బుధవారం వెల్లడించింది. దీనిపై సీనియర్ అటార్నీలతో విచారణ జరిపిన తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చినట్లు పేర్కొంది. గతేడాది జనవరి 23న అమెరికాలోని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జాహ్నవి కందుల మృతికి కారణమైన పోలీసు అధికారి కెవిన్ డవేపై నేరాభియోగాలు మోపడం లేదని అక్కడి అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. డేన్ పాత్రపై సాక్ష్యాధారాలు లేవని



చెబుతూ అటార్నీ కార్యాలయం పేర్కొంది. తాజాగా, ఈ ప్రటకనపై భారత్ స్పందించింది. నేరాభియోగాలు నమోదుచేయకూడదనే అంశాన్ని సమీక్షించాలని శనివారం సియాటెల్ భారత రాయబార కార్యాలయం కోరింది. ఈ విషయంలో సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపింది. 'జాహ్నవి కందుల కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం.. తగిన పరిష్కారం కోసం ఈ కేసు గురించి స్థానిక అధికారులు, సియాటెల్ పోలీసుల వద్ద గట్టిగా లేవనెత్తాం... ప్రస్తుతం ఈ కేసును సమీక్ష కోసం సియాటెల్ అటార్నీ కార్యాలయానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే.. దర్యాప్తు నివేదిక కోసం వేచిచూస్తున్నాం.. ఈ విషయంలో సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం' అని సియాటెల్‌లోని భారత రాయబార కార్యాలయం. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాకు చెందిన కందుల జాహ్నవి 2023 జనవరిలో సియాటెల్‌లోని పోలీసు పెట్రోలింగ్ వాహనం ఢీకొని మృతిచెందిన విషయం తెలిసిందే. సాక్ష్యాధారాలు లేకపోవడంతో డవేపై అభియోగాలు మోపడం లేదని పేర్కొంటూ.. కింగ్ కౌంటీ ప్రాసిక్యూటింగ్ కార్యాలయం ఇటీవల చేసిన ప్రకటన తీవ్ర నిరుత్సాహానికి గురిచేసింది. సీనియర్ అటార్నీలతో దీనిపై విచారణ జరిపిన తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. మరోవైపు, జాహ్నవి మృతిని తక్కువ చేస్తూ హేళనగా మాట్లాడిన మరో పోలీసు అధికారి డేనియల్ అడెరెర్ ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ లేడని కింగ్ కౌంటీ ప్రాసిక్యూటింగ్ అటార్నీ తెలిపారు. అధికారిపై ఇప్పటికే చర్యలు తీసుకుని, సస్పెన్షన్ వేటువేసిన విషయం తెలిసిందే. అతనిపై తుది విచారణ మార్చి 4న జరగనుంది. ఇక, 120 కి.మీ. వేగంతో వచ్చిన పోలీస్ పెట్రోలింగ్ వాహనం జాహ్నవి ఢీకొట్టి ఆమె పై నుంచి వెళ్లింది. ఈ కేసు దర్యాప్తుపై పోలీసు అధికారి డేనియల్ అడెరెర్.. చులకనగా మాట్లాడుతూ పగలబడి నవ్విన వీడియో ఒకటి కొన్ని నెలల కిందట వైరల్ అయ్యింది.



# వింటేజ్ కాదు అంతకు మించి..

శ్రీకాంత్ ఓదెల ప్రస్తుతం నానితో సినిమాను చేస్తున్నాడు. మరో వైపు చిరంజీవి ప్రాజెక్టుని కూడా లైన్లో పెట్టేసుకున్నాడు. ఈ మూవీని నాని ప్రజెంట్ చేస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన ఏదో ఒక అప్డేట్ నెట్టింట్లో ట్రెండ్ అవుతూనే ఉంటోంది. ఇది వింటేజ్ చిరు అని, హీరోయిన్ ఉండదని, సాంగ్స్ ఉండవని, ఇదొక ప్రయోగం అని ఇలా రకరకాల కామెంట్లు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి శ్రీకాంత్ ఓదెల మాట్లాడాడు.

శ్రీకాంత్ ఓదెల దసరా సినిమాతో తన సత్తా చాటుకున్నాడు. నాని ఇచ్చిన అవకాశాన్ని వాడుకున్నాడు. నానికి కెరీర్ బిగ్గెస్ట్ హిట్ ఇచ్చాడు. ఇక నెక్ట్స్ పారడైజ్ అంటూ నానితో మళ్లీ శ్రీకాంత్ ఓదెల ప్రయోగం చేయబోతోన్నాడు. ఈ మూవీ లైన్లో ఉండగానే చిరంజీవితో ప్రాజెక్ట్ సెట్ చేసుకున్నాడు. ఈ ప్రాజెక్ట్‌ను నానియే సెట్ చేయించినట్టుగా కనిపిస్తోంది. ఈ చిరు ఓదెల ప్రాజెక్ట్‌కి నాని సమర్పకుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ చిరు ఓదెల మూవీ మీద రకరకాల రూమర్లు వస్తున్న సంగతి తెలిసిందే.

వింటేజ్ చిరుని చూపిస్తాడని.. ఫ్యాన్ బాయ్ మూమెంట్ అని.. ఇక ఈ చిత్రంలో హీరోయిన్ ఉండదని, పాటలు కూడా ఉండవని, ఇదొక ప్రయోగం అని ఇలా చాలా రకాలుగానే రూమర్లు వినిపిస్తూ ఉన్నాయి. వీటిని నిర్మాత ఖండించాడు. ఇంకా ఏం డిసైడ్ కాలేదని, అంతా జనాలే అనుకుంటున్నారని, సోషల్ మీడియా రూమర్లను కొట్టి పారేశాడు. ఇక తాజాగా శ్రీకాంత్ ఓదెల ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ కొన్ని విషయాలను పంచుకున్నాడట.

చిన్నప్పటి నుంచీ చిరంజీవి సినిమాల్ని చూసుకుంటూనే పెరిగానని, అలాంటిది తానిప్పుడు ఆయనతో కలిసి పని చేస్తున్నాను.. ఈ విషయాన్ని అస్సలు నమ్మలేకపోతోన్నాను అంటూ శ్రీకాంత్ ఓదెల తన సంతోషాన్ని పంచుకున్నాడు. కేవలం 48 గంటల్లోనే స్క్రిప్ట్ ఓకే చేయించుకున్నానని తెలిపాడు. స్క్రిప్ట్ ఓకే అయ్యాక నేను ఆకాశంలో తేలియాడినట్టుగా అనిపించిందంటూ శ్రీకాంత్ ఓదెల తెలిపాడు. ఇది వరకు చిరంజీవి చేసిన అన్ని సినిమాల కంటే ఇది చాలా డిఫరెంట్‌గా ఉండబోతోందని తెలిపాడు. ఇదేమీ వింటేజ్ చిరులా ఉండదని, చాలా కొత్తగా, ఫ్రెష్ కారెక్టరైజేషన్ అని అన్నాడు. ఏజ్‌కు తగ్గ అవతార్‌లోనే కనిపించనున్నాడని పేర్కొన్నాడు. కేరవ్యాన్ నుంచి దిగే వరకే నేను చిరంజీవి అభిమానిని.. ఒక్కసారి ఆయన సెట్ మీదకు వచ్చారంటే నా సినిమాలోని ఓ పాత్ర మాత్రమే అంటూ తనలోని దర్శకుడి గురించి శ్రీకాంత్ ఓదెల ఎంతో కాన్ఫిడెంట్‌తో చెప్పాడు. మరి శ్రీకాంత్ ఓదెల ఎలాంటి వరల్డ్‌ని క్రియేట్ చేస్తాడో చూడాలి.





# తెలుగులో కలెక్షన్లు పెరుగుతాయా?

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ హీరోగా విజయ్ కార్తికేయన్ దర్శకత్వంలో వచ్చిన 'మ్యాక్స్' సినిమా మంచి టాక్ సంపాదించుకుంది. వంద కోట్ల రూపాయల వసూళ్ల దిశగా దూసుకు పోతున్న మ్యాక్స్ సినిమాకి మరింత బూస్ట్ ఇచ్చే విధంగా రాజమౌళి ట్వీట్ చేశారు. సినిమా బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకున్నందుకు అభినందనలు అంటూ రాజమౌళి చేసిన ట్వీట్‌కి హీరో సుదీప్ స్పందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. మీ ట్వీట్ యూనిట్ సభ్యులందరికీ ప్రోత్సాహాన్ని ఇచ్చిందని సుదీప్ అన్నారు. తెలుగు ప్రేక్షకులకి 'ఈగ' చిత్రంతో సుపరిచితుడు అయిన కిచ్చా సుదీప్ హీరోగా కన్నడంలో రూపొందిన చిత్రం మ్యాక్స్. క్రిస్మస్ కానుకగా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుని భారీ వసూళ్ల దిశగా దూసుకుపోతుంది. కన్నడ బాక్సాఫీస్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం సినిమా రూ.100 కోట్ల వసూళ్ల దిశగా వేగంగా వెళ్తుంది. కన్నడతో పాటు ఇతర భాషల్లోనూ మెల్లమెల్లగా ఈ సినిమా పుంజుకుంటుంది. తెలుగులో పెద్ద సినిమాలు ఏమీ లేకపోవడంతో మ్యాక్స్ సినిమాకు మంచి వసూళ్లు నమోదు అవుతున్నట్లుగా సమాచారం. ఇలాంటి సమయంలో రాజమౌళి చేసిన ట్వీట్ సినిమాకి క్రేజ్ పెంచింది.

ఎక్స్‌లో రాజమౌళి స్పందిస్తూ.. "మ్యాక్స్ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో టీమ్ మెంబర్స్ అందరికీ అభినంద నలు. సుదీప్.. మాస్‌లో మీ స్టార్‌డం ఎప్పుడూ అద్భుతంగా, బలంగా ఉంటుంది. మ్యాక్స్ మూవీ చూడడానికి సమయం లభించలేదు. తప్పకుండా త్వరలో చూస్తాను" అంటూ రాజమౌళి ట్వీట్ చేశారు. రాజమౌళి ట్వీట్‌తో తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లోనూ మ్యాక్స్ సినిమా వసూళ్లు పెరిగే అవకాశం ఉంది. పాన్ ఇండియా దిగ్గజ దర్శకుడు అయిన రాజమౌళి నుంచి సినిమా బ్లాక్ బస్టర్ అంటూ ట్వీట్ రావడం కచ్చితంగా చాలా పెద్ద విషయం. చాలా అరుదుగా మాత్రమే ఇతర సినిమాల గురించి రాజమౌళి స్పందిస్తూ ఉంటారు. తన ఈగ విలన్ కిచ్చా సుదీప్ నటించిన ఈ సినిమాపై ఆయన స్పందన మ్యాక్స్ స్థాయిని మరింతగా పెంచింది. ఇప్పటికే సినిమా మంచి టాక్‌తో వెళ్తుండగా రాజమౌళి చేసిన ట్వీట్ వల్ల సినిమా మరో స్థాయికి చేరుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అందుకే తమ మ్యాక్స్ సినిమా గురించి స్పందించినందుకు హీరో కిచ్చా సుదీప్ వెంటనే రియాక్ట్ అయ్యారు. మీరు మ్యాక్స్ సినిమా గురించి ట్వీట్ చేయడం చాలా సంతోషంగా ఉంది. మా మ్యాక్స్ చిత్ర బృందానికి ఇంతటి ప్రోత్సాహాన్ని అందించినందుకు ధన్యవాదాలు. మీరు సినిమా చూసి చెప్పే మీ విలువైన రివ్యూ కోసం వెయిట్ చేస్తూ ఉంటాను అని ట్వీట్ చేశారు. కిచ్చా సుదీప్ హీరోగా నటించిన మాస్ మసాలా మ్యాక్స్ మూవీలో హీరోయిన్‌గా సుకృతా వాగ్లే నటించగా వరలక్ష్మి శరత్ కుమార్, సంయుక్త హెర్నాడ్, అనిరుధ్ భట్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. విజయ్ కార్తికేయన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకి అజనీష్ లోక్‌నాథ్ సంగీతాన్ని అందించారు. ఈ మధ్య కాలంలో కన్నడ సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లు సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో అన్ని భాషల ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని ఈ సినిమాను చేసినట్లుగా చిత్ర యూనిట్ ప్రమోషన్ సమయంలో పలుమార్లు చెప్పింది. అన్ని భాషల్లోనూ ఎక్కువ థియేటర్లలో ఈ సినిమాని విడుదల చేశారు.

# పుష్ప 2 తాండవం

పుష్ప 2 సినిమా ఇండియన్ రికార్డులన్నీ బద్దలు కొడుతూ బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతుంది. ఈ కలెక్షన్ల సునామీలో తాజాగా మరో అరుదైన రికార్డు కూడా చేరింది. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా పుష్ప 2 నిలిచింది. ఇప్పటివరకూ ఈ రికార్డు పవన్ కళ్యాణ్ ఖుషి పేరు మీద ఉంది. దాదాపు 23 ఏళ్ల తర్వాత ఈ రికార్డు బ్రేక్ కావడంతో బన్నీ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు.

బాహుబలి 2 వసూళ్ల రికార్డును కొల్లగొట్టేందుకు ఆకలి మీదున్న పులిలా పరిగెడుతోంది పుష్ప 2 చిత్రం. ఇప్పటివరకూ ఇండియన్ సినిమా బాక్సాఫీస్ రికార్డులను కొల్లగొడుతూ దూసుకుపోతున్న పుష్ప 2 మందు బాహుబలి 2, దంగల్ వసూళ్లు మాత్రమే మిగిలాయి. వీటిని ఖచ్చితంగా పుష్ప 2 బ్రేక్ చేస్తుందని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. అయితే తాజాగా వాళ్లందరికీ బూస్టు ఇచ్చేలా మరో అరుదైన రికార్డు తన ఖాతాలో వేసుకుంది పుష్ప 2. టాలీవుడ్ ఆడియన్స్ చాలా ప్రత్యేకంగా భావించే సంధ్య థియేటర్‌లో రికార్డులు బ్రేక్ చేయడం అంటే ఆషామాషీ కాదు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో ఉన్న ఈ థియేటర్‌లో తమ అభిమాన హీరో సినిమా చూడాలని ఫ్యాన్స్ చాలా వెయిట్ చేస్తుంటారు. ఎందుకంటే ఇక్కడ సందడి, గోల ఆ రేంజ్‌లో ఉంటుంది. ఇక సంధ్య థియేటర్ అంటేనే మెగా హీరోలకి అడ్డా అంటూ ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తుంటారు. అలాంటి సంధ్య థియేటర్‌లో ఇప్పటి వరకు అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా 'ఖుషి' పేరు ఉంది. 2001లో పవన్ కల్యాణ్ నటించిన ఖుషి సినిమా సంధ్య థియేటర్‌లో రూ. 1 కోటి 56 లక్షలు రాబట్టి అప్పట్లో సంచలన రికార్డ్ క్రియేట్ చేసింది. అప్పటి నుంచి ఇప్పటివరకూ ఈ రికార్డును ఎవరూ టచ్ చేయలేకపోయారు. అయితే 23 ఏళ్ల తర్వాత ఈ రికార్డ్‌ను ఇప్పుడు పుష్ప2తో అల్లు అర్జున్ బ్రేక్ చేశారు. 24 రోజులకు గాను పుష్ప 2 చిత్రం సంధ్యలో రూ. 1 కోటి 59 లక్షలు వసూలు చేసింది. ఇక ఇదే థియేటర్‌లో ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' సినిమా కూడా రూ. 1 కోటి 43 లక్షలు కలెక్ట్ చేసి సత్తా చాటింది.మొత్తానికి పవన్ కళ్యాణ్ ఎవర్‌గ్రీన్ రికార్డును అల్లు అర్జున్ బ్రేక్ చేయడంతో సోషల్ మీడియాలో కాలర్ ఎగరేస్తున్నారు బన్నీ ఫ్యాన్స్. ఇక నుంచి సంధ్య థియేటర్ అల్లు అర్జున్ అడ్డా అంటూ పోస్టులు పెడుతున్నారు. మరోవైపు తమ రికార్డు కొట్టాలంటే మీకు 23 ఏళ్లు పట్టిందా అంటూ మెగా ఫ్యాన్స్ ఘాటు కౌంటర్లు ఇస్తున్నారు. రికార్డుల మాట పక్కన పెడితే సంధ్య థియేటర్‌లో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనతో దేశవ్యాప్తంగా ఈ థియేటర్ పేరు మార్మోగింది. ప్రస్తుతం ఈ కేసులో అల్లు అర్జున్ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోగా ఆమె బిడ్డ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# 'డాకు' సందడి పూర్తయ్యాకే!

నందమూరి బాలకృష్ణ ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ ఏడాదిలోనే విడుదల కావాల్సి ఉన్నా బాలకృష్ణ రాజకీయాలతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ ఆలస్యం అయ్యింది. తదుపరి సినిమా విషయంలో అలా జరగకుండా బాలకృష్ణ ప్లాన్ చేస్తున్నారు. అఖండ 2 ఇప్పటికే షూటింగ్ మొదలైంది. డాకు మహారాజ్ విడుదలకు ముందే కీలక



షెడ్యూల్‌ను ముగించారు. మొన్నటి వరకు రామోజీ ఫిల్మ్ సిటీలో అఖండ 2 షూట్‌లో పాల్గొన్న బాలకృష్ణ 'డాకు మహారాజ్' ప్రమోషన్స్‌కి రెడీ అయ్యారు.

బాలకృష్ణ 2025లో బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జనవరిలో సంక్రాంతి కానుకగా 'డాకు మహారాజ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ తరువాత దసరా కానుకగా అక్టోబర్‌లో 'అఖండ 2' సినిమాతో రాబోతున్నారు. డాకు మహారాజ్ సినిమా ముందుగా అనుకున్న ప్రకారం విడుదల చేయలేక పోయారు. అసెంబ్లీ ఎన్నికల్ల కారణంగా బాలకృష్ణ కొన్ని నెలలు షూటింగ్స్‌కి దూరంగా ఉండటంతో డాకు ఆలస్యం అయ్యింది. దసరాకు అనుకున్న సినిమాను సంక్రాంతికి తీసుకుని వస్తున్నారు. అఖండ 2 సినిమా విషయంలో అలా జరగకూడదు అనే పట్టుదలతో బాలకృష్ణ ఉన్నారని సమాచారం అందుతోంది.

డాకు మహారాజ్ సినిమా విడుదల కాకుండానే అఖండ 2 సినిమా షూటింగ్ కార్యక్రమాలు షురూ అయ్యాయి. ఇప్పటికే రెండు షెడ్యూల్‌లు పూర్తి చేశారని సమాచారం. ఇటీవల రామోజీ ఫిల్మ్ సిటీలో రామ్ లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సీన్‌ను దాదాపు పది రోజుల పాటు షూట్ చేశారని టాక్. కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ సైతం పూర్తి అయ్యింది. తదుపరి షెడ్యూల్‌కి చిన్న గ్యాప్ ఇవ్వాలని నిర్ణయించారు. డాకు మహారాజ్ సినిమా కోసం బాలకృష్ణ సమయం కేటాయించబోతున్నారు. సినిమా ప్రమోషనల్ ఈవెంట్స్‌లో పాల్గొనడంతో పాటు, పలు కార్యక్రమాల కోసం బాలకృష్ణ ఈ పూర్తి సమయంను కేటాయించబోతున్నారు అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు.

బాలకృష్ణ సంక్రాంతి వరకు పూర్తిగా డాకు మహారాజ్ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండబోతున్నారు. కనుక అఖండ 2 సినిమా కొత్త షెడ్యూల్‌ను సంక్రాంతి తర్వాత మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు అఖండ 2 కోసం విలన్‌ను ఎంపిక చేయలేదు. సంక్రాంతి తర్వాత జరగబోతున్న షూటింగ్‌లో విలన్ సన్నివేశాలు షూట్ చేయాల్సి ఉందట. అందుకే ఈ గ్యాప్‌లో ఒక విలన్‌ను ఫైనల్ చేయాలని బోయపాటి ప్రయత్నాలు చేస్తున్నారు. బాలీవుడ్ నుంచి మరో దిగ్గజ నటుడిని బాలకృష్ణ అఖండ 2 సినిమాలో విలన్‌గా నటింపజేయాలని బోయపాటి ప్లాన్ చేస్తున్నారు. డాకు మహారాజ్‌లో బాబీ డియోల్ నటించిన విషయం తెల్సిందే. కనుక అఖండ 2 లోనూ బాలీవుడ్ స్టార్ కనిపించే అవకాశాలు ఉన్నాయి.

ఇప్పటికే బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో సింహా, లెజెండ్, అఖండ సినిమాలు వచ్చి హ్యాట్రిక్ నమోదు అయిన విషయం తెల్సిందే. అందుకే అఖండ 2 పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా బోయపాటి అఖండ 2 సినిమాను తమ కాంబో గత చిత్రాల మాదిరిగా భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. సినిమాలో బాలకృష్ణ పవర్ ఫుల్ గెటప్‌లో కనిపించబోతున్నారు. సనాతన ధర్మం చుట్టూ ఈ సినిమా కథ సాగుతుందనే వార్తలు వస్తున్నాయి. బాలకృష్ణ అఖండ లో అఘోర పాత్రలో కనిపించి ఫ్యాన్స్‌తో పాటు అందరినీ సర్‌ప్రైజ్ చేశారు. అందుకే అఖండ 2 పై అంచనాలు అదే స్థాయిలో ఉన్నాయి. 2025లో బాలయ్య ఫ్యాన్స్‌కి డబుల్ ధమాకా ఖాయమా అనేది చూడాలి.

# అక్కినేనిపై ప్రధాని మోదీ ప్రశంసలు.. నాగ చైతన్య పోస్ట్ వైరల్



మన్ కీ బాత్ ప్రోగ్రాంలో భాగంగా అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోదీ చాలా గొప్పగా మాట్లాడాడు. ఈ ఏడాది వందేళ్లు పూర్తి చేసుకున్న సినీ ప్రముఖుల గురించి మోదీ మాట్లాడుతూ.. ఏఎన్నార్ గురించి కూడా గొప్పగా చెప్పారు. ఇక మోదీ నోట అక్కినేని మాట రావడంతో నాగార్జునతో పాటు ఫ్యామిలీ మొత్తం సంతోషాన్ని వ్యక్తం చేసింది. తాజాగా శోభిత, నాగ చైతన్య పోస్ట్ వేస్తూ మోదీకి థాంక్స్ తెలిపారు. మన్ కీ బాత్ ప్రోగ్రాంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఏఎన్నార్ గొప్పదనాన్ని, తెలుగు సినిమా పరిశ్రమకు ఆయన చేసిన సేవలు, కృషిని కొనియాడారు. ఏఎన్నార్ మీద మోదీ కురిపించిన ప్రశంసలతో అక్కినేని ఫ్యామిలీ ఉబ్బితబ్బిబ్బైపోయింది. నరేంద్ర మోదీకి థాంక్స్ చెబుతూ నాగార్జున ట్వీట్ కూడా వేశాడు. తాజాగా నాగ చైతన్య, శోభిత సైతం మోదీకి థాంక్స్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు వేశారు. ఈ ఏడాది వందేళ్లు పూర్తి చేసుకున్న భారత సినీ ప్రముఖులు రాజ్ కపూర్, తపన్ సిన్హా, ఏఎన్నార్ వంటి మహామహుల గురించి మోదీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడారు. భారతీయ సంప్రదాయాలు, విలువల్ని ఏఎన్నార్ తన సినిమాల్లో చూపించారని, తెలుగు సినిమా స్థాయిని ఆయన పెంచారు అని మోదీ కొనియాడారు. ఏఎన్నార్ గురించి మోదీ అలా ప్రస్తావించడంతో కింగ్ నాగ్ స్పందించాడు. ఐకానిక్ లెజెండ్స్‌తో పాటు తన తండ్రి గారు గురించి చెప్పడం ఆనందంగా ఉందని, మీరు ఇలా ఆయన్ను గౌరవించడం ఆనందంగా ఉందని ట్వీట్ వేశాడు. ఇక తాజాగా శోభిత, నాగ చైతన్య కూడా పోస్ట్ వేశారు. తాజాగా నాగ చైతన్య, శోభిత స్పందిస్తూ.. ఏఎన్నార్ కళా నైపుణ్యాన్ని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని మీరు అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది.. మీవంటి గొప్ప నాయకుల నుంచి ఈ ప్రశంసలు పొందడం మా అదృష్టం.. హృదయ పూర్వక ధన్యవాదాలు అని పోస్ట్ వేశారు. నాగచైతన్య, శోభిత వివాహం డిసెంబర్ మొదటి వారంలో జరిగిన సంగతి తెలిసిందే. పెళ్లి తరువాత చైతూ కాస్త రెస్ట్ తీసుకుని మళ్లీ షూటింగ్ సెట్‌లోకి వచ్చినట్టుగా తెలుస్తోంది. నాగ చైతన్య ప్రస్తుతం సాయి పల్లవితో కలిసి తండేల్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ చిత్రానికి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీని గీతా ఆర్ట్స్ నిర్మిస్తోంది. ఈ పాటికే రిలీజ్ కావాల్సిన ఈ మూవీని వాయిదా వేస్తూ వచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో తండేల్ ఆడియెన్స్ ముందుకు రానుంది.



# ఆ టైంలో చాలా ఏడ్చేశా...

ఈ ప్రమోషన్స్ చేయడం మాత్రం చిన్న విషయం కాదు. ఒక్కోసారి గంటల తరబడి మీడియాకి చెప్పిందే చెబుతుంటాడు. చాలా చోట్లు తిరగాల్సి ఉంటుంది. చాలా అలిసిపోతోంటారు. అలా కృతి సనన్ అలసిపోయి ఏడ్చేసిన సందర్భం క్డూడా ఉందట. భేడియా రిలీజ్ టైంలో ప్రమోషన్స్ చేసేందుకు చాలా కష్టపడిందట. ఆ టైంలో చాలా ప్రాజెక్టులున్నాయట. ఓ వైపు షూటింగ్స్.. మరో వైపు భేడియా ప్రమోషన్స్ చేస్తూ తెగ అలసిపోయిందట. వరుసగా ఇంటర్వ్యూలు, ప్రమోషన్స్ కోసం రియాల్టీ షోలకు వెళ్లడం, ఇతర నగరాల్లోకి వెళ్లి ప్రమోషన్స్ చేయడం ఇలా చాలానే కష్టపడిందట. రాత్రంతా ప్రయాణం.. పగలంతా ప్రమోషన్స్ అంటూ తెగ విసిగిపోయిందట. ఇక

తన శక్తి అంతా అయిపోవడంతో ఒక్కసారిగా కృతి సనన్ కన్నీళ్లు పెట్టుకుందట. ఇక టీం చూసి చాలా టెన్షన్ పడిందట. అలా చాలా సార్లు ప్రమోషన్స్ చేసేందుకు కష్టపడాల్సి వచ్చిందట. ఇక అలసటతో ఓ సారి ఓ ఫోటో షూట్ వద్దని చెప్పే ప్రయత్నం చేసిందట. అలా క్యాన్సిల్ చేస్తే ఆ దుస్తుల్ని మనమే కొనాల్సి వస్తుందని మేకప్ ఆర్టిస్ట్ చెప్పడంతో తప్పనిసరిగా ఫోటో షూట్ చేసిందట. అలా చాలా సార్లు కాంప్రమైజ్ అయి చేయాల్సి వస్తుందని కృతి సనన్ తెలిపింది. వన్ నేనొక్కడినే తరువాత కృతి సనన్ తెలుగులో అంతగా కనిపించలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో కృతి సీతగా నటించింది. కానీ ఆ సినిమా అంతగా ఆడలేదు. ఇక రీసెంట్‌గా నిర్మాతగా మారి దో పత్తి మూవీని చేసింది. ఓటీటీలో ఈ మూవీకి మంచి ప్రశంసలు దక్కాయి.

# 'డ్రింకర్ సాయి' చిత్ర యూనిట్ చిల్లర ప్రమోషన్..

గత శుక్రవారం నాడు 'డ్రింకర్ సాయి' అనే తాగుబోతు సినిమా రిలీజ్ అయ్యింది. ధర్మ కాకాని, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకి కిరణ్ తిరుమల శెట్టి దర్శకత్వం వహించారు. 'మద్యపానం- ధూమపానం ఆరోగ్యానికి హానికరం' అనే కథాంశంతో యూత్‌కి కనెక్ట్ అయ్యే విధంగా ప్రేమకథను అల్లారు. ఈ సినిమాలో ధర్మ కాకాని 'డ్రింకర్ సాయి' అనే తాగుబోతు క్యారెక్టర్‌ని చేశారు. అయితే ఈ సినిమాలో హీరో తాగుబోతు అయితే.. హీరోయిన్ ఐశ్వర్య శర్మ నేచురోపతి డాక్టర్. మందు, సిగరెట్ అంటే ఆమెకు పరమ అసహ్యం.ఈ సినిమాలో మంతెన సత్యనారాయణ రాజును కించపరిచే విధంగా.. ఆయన ఆశ్రమంపై విషం చిమ్మే విధంగా 'వంతెన సుబ్బారావు' అని స్పూఫ్ పాత్రను పెట్టాడు దర్శకుడు కిరణ్ తిరుమల శెట్టి. కేవలం ఈ పాత్ర ఒక్కటే కాదు.. అంబర్ పేట్ శంకర్, ఉప్పల్ బాలు, అగ్గిపెట్టి మచ్చా, లోకులు కాకులు ఆంటీ... ఇలా చాలా పాత్రల్ని ఇందులో చూపించారు. అయితే మంతెన సత్యనారాయణ ఇమేజ్‌ని డ్యామేజ్ చేసే విధంగా ఇందులో 'వంతెన సుబ్బారావు' పాత్రను మరీ దారుణంగా చూపించారు. ఈ పాత్రను కమెడియన్ భద్రం పోషించగా.. ఆ పాత్రను బండబూతులు తిట్టించాడు దర్శకుడు. హీరోయిన్‌ని వంతెన ఫాలోవర్‌గా చూపిస్తూ.. కనిపించిన ప్రతి పాత్రతోనూ నోటికొచ్చినట్టు తిట్టించారు. ఒక రౌడీ షీటర్ కాళ్లు పట్టుకోవడం.. ఆ రౌడీ షీటర్ కొడుకుతో ఒరేయ్ వంతెనా.. అని బండబూతులు తిట్టిస్తూ.. ఆ చిన్న పిల్లాడితో వంతెనను కొట్టించే సీన్లు కూడా పెట్టించారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.